మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల | గురువారం | 11.06.2026 | సంపుటి : 01 | సంచిక : 156 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | THURSDAY | 11.06.2026 | Volume : 01 | Issue : 156 | Pages : 12 | Cost : 2/-

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

## మెట్రో స్టేషన్ల కింద లీజుకు ఎలా ఇస్తారు

- పాదచారులకు ఇబ్బంది కలిగించడంపై హైకోర్టు ఆగ్రహం


2లో

## పుష్కర కాలంలో అనేక మార్పులు

# తీసుకుని వచ్చాం



- మాటలతో కాకుండా చేతలతో అభివృద్ధి చేసి చూపాం
- 12 ఏళ్లుగా కాంగ్రెస్ పాపాలను కడుక్కుంటూ వస్తున్నాం
- కాంగ్రెస్ పాలనలో వ్యవస్థల ధ్వంసం...వేలకోట్ల కుంభకోణాలు
- 2014కు ముందు..ఇప్పుడు దేశ పరిస్థితిని ప్రజలు గమనించాలి
- 'వికసిత్ భారత్ 2047' దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం
- 12 ఏళ్లు ప్రధానిగా పనిచేసే అవకాశం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు
- ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాల భేటీలో ప్రధాని మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ,జూన్ 10 :** కాంగ్రెస్ హయాంలో దేశంలో అనేక సమస్యలు ఉండేవని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక మార్పులు తెచ్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక దేశ ప్రజల్లో నమ్మకం పెరిగిందన్న ఆయన.. దేశాభివృద్ధికి స్థిరమైన ప్రభుత్వం ఉండాలని ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ప్రధానిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సదస్సుకు ప్రధాని మోదీ హాజరై ప్రసంగించారు. ఎక్కువ కాలం ప్రధానిగా ఉండే అవకాశం ఇచ్చిన దేశప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయేలో ఉన్న అన్ని పార్టీలకు ఈ విజయం దక్కుతుందన్న ఆయన.. దేశ రాజకీయాల్లో నేడు చారిత్రకమైన రోజుగా అభివర్ణించారు.

మిగతా2లో...

## ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తామంటే

# బండకేసి కొడతారు

### - టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ

- ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- అభివృద్ధిని అడ్డుకోవడమే బిజెపి, బిఆర్ఎస్ పని
- కడుపులో విషం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారు
- నాలాల కబ్జాలతో హైదరాబాద్ మునిగి పోతోంది
- కబ్జాదారుల కోరలు పీకేందుకే హైడ్రా ఏర్పాటు
- బతుకమ్మకుంటను ఎడ్లకు రాసిచ్చిన కెసిఆర్
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థను ప్రారంభించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,జూన్ 10 :** ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని కొందరు మాట్లాడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారని హెచ్చరించారు. బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో.. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థ భవనాన్ని ప్రారంభించారు. అలాగే లోగో, వెబ్‌సైట్‌ను సీఎం ఆవిష్కరించారు. అలాంటి వారికి రాజకీయంగా భవిష్యత్ ఉండదని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్‌ను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారని

## ప్రధానిగా 12 ఏళ్ల పదవీకాలం పూర్తి

### - మోడీకి అభినందనలు తెలిపిన రాష్ట్రపతి ముర్ము


2లో

## ప్రధాని మోడీ సరికొత్త రికార్డు

### అత్యధిక కాలం ప్రధానిగా నెహ్రూ రికార్డు బ్రేక్

### మీనాక్షి వ్యవహారం ఎన్నికల సంఘం పరిధిలోనిదన్న బండి



**కరీంనగర్,జూన్ 10 :** భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ బ్రేక్ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం

మిగతా2లో...

## 2027 వేసవి నాటికి మెడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పూర్తి

- జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాల పూర్తి
- సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్ల సిద్ధం
- నవంబర్-డిసెంబర్‌లో పునరుద్ధరణ పనుల ప్రారంభం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**మేడిగడ్డ,జూన్ 10 :** మెడిగడ్డ బ్యారేజ్‌తో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను అత్యంత శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి 2027 వేసవి నాటికి పూర్తిచేసి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మెడిగడ్డ బ్యారేజ్ వద్ద జరుగు తున్న సాంకేతిక పరిశోధనలు, హైడ్రాలజికల్ అధ్యయనాలు, జియోటెక్నికల్ పరీక్షలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ సర్వేలు మరియు

మిగతా2లో...



## పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక

### గిరిజన హక్కుల పరిరక్షణకు చట్టం కీలకం

### పీసా చట్టంపై వర్క్‌షాపు ప్రారంభించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,జూన్ 10 :** పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. గ్రామసభలను బలోపేతం చేసి గిరిజన హక్కులను

మిగతా2లో...

# జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డమీద

- అక్కడికి రావద్దంటే..మీ జాగీరా అనడంలో తప్పేముంది
- ఉత్తర,దక్షిణది విభేదాలు దేశానికి ప్రమాదకరం
- మీడియాతో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**న్యూఢిల్లీ,జూన్ 10 :** జనసేన పార్టీ పెట్టిందే తెలంగాణలో అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో తమ పార్టీకి లీడర్స్ ఉన్నారని.. కేడర్ ఉందని పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ వేదికగా నేషనల్ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. తెలంగాణలో లక్షన్నర మంది సభ్యత్వం

మిగతా2లో...

## ఘనా పారిశ్రామికాభివృద్ధికి 'తెలంగాణ' మార్గనిర్దేశం

- 'ఫార్మా హబ్' ఏర్పాటుకు పూర్తిస్థాయి సహకారం
- ఘనా ఉన్నత స్థాయి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,జూన్ 10 :** రిపబ్లిక్ ఆఫ్ ఘనా పారిశ్రామికాభివృద్ధికి మార్గనిర్దేశం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అక్కడ ఏర్పాటు చేయనున్న 'ఫార్మా హబ్'కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని

మిగతా2లో...

## 370 రద్దుతో .. నెహ్రూ రికార్డును అధిగమించిన మోడీ !

వివరాలు 4లో

## ప్రతిపక్ష బాధ లేని నెహ్రూ

వివరాలు 4లో

## పుష్కర కాలంలో అనేక మార్పులు తీసుకుని వచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. రూ.వేల కోట్ల కుంభకోణాలు జరిగాయి. అభివృద్ధి రేటు దారుణంగా ఉండేది. మేం వచ్చాక రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాల అభివృద్ధిపై దృష్టి పెట్టాం. ఇంటర్నెట్ వాడేవాళ్ల సంఖ్య 25 కోట్ల నుంచి వంద కోట్లకు పెంచాం. భారత్ 2014కు ముందు.. ఇప్పుడెలా ఉందో గమనించాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత పెను మార్పులను ప్రజలు బేరీజు వేసుకోవాలి. కేవలం 12 ఏళ్లలోనే ఇన్ని మార్పులు తీసుకొచ్చాం. మా పథకాలు, కార్యక్రమాలను ప్రజలు కూడా ఆమోదించారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గతంలో 370 ఆర్టికల్ అంటేనే భయపడేవారు.. మేం రద్దు చేశాం. గతంలో ఉగ్రవాదం పేరు చెబితే భయపడేవారు. మేం వచ్చాక దాడులు చేశాం. దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. 'వికసిత్ భారత్ 2047' దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. దేశంలో వస్తోన్న పెనుమార్పులను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోంది. పలు దేశాలు సమస్యల పరిష్కారం కోసం మన వైపు చూస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ తన వైఫల్యాలను హిందువులపై నెట్టిందని ధ్వజమెత్తారు. రూ.వేల కోట్ల కుంభకోణాలకు కాంగ్రెస్ పాల్పడిందని ఆగ్రహించారు. కాంగ్రెస్ పాలనలో వృద్ధిరేటు దారుణంగా ఉందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు కుప్పకూలాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇనుప సంకెళ్ల నుంచి దేశాన్ని రక్షించామని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. అవినీతి రహితంగా ఎన్డీఏ పాలన సాగుతోందని స్పష్టం చేశారు. ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసే అవకాశం దక్కడం తన అదృష్టమని తెలిపారు. ఇది తనకు అద్భుతమైన క్షణమని వ్యాఖ్యానించారు. తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని ప్రస్తావించారు. దేశ ప్రజలే తనకు దేవుళ్లు అని ఉద్ఘాటించారు. ఎన్డీఏలో ప్రతి పార్టీకి సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. తనను అభినందిస్తూ ఎన్డీఏ నేతలు తీర్మానం చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. అధికారాన్ని సేవగానే భావించానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. తమ హయాంలో స్థిరమైన పాలనతో అభివృద్ధి వేగవంతం అయిందని వెల్లడించారు. 2014కి ముందు దేశంలో ఎంతో అస్థిరత ఉందని తెలిపారు. 2014 తర్వాత దేశ రూపురేఖల్లో అనేక మార్పులు తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఎన్డీఏపై దేశ ప్రజల్లో నమ్మకం పెరిగిందని అన్నారు. 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని ఉద్ఘాటించారు. అన్నివర్గాల ప్రజల ఆశలకు అనుగుణంగా నడుస్తున్నామని పేర్కొన్నారు. గతంలో దశాబ్దాలపాటు జరిగే అభివృద్ధి.. ఇప్పుడు కేవలం నెలల వ్యవధిలోనే జరుగుతోందని వివరించారు.తమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు ఆదరించారని ప్రధాని మోదీ తెలిపారు. వికసిత్ భారత్‌లో అందరూ భాగస్వాములయ్యారని వెల్లడించారు. దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. కరోనా లాంటి సంక్షోభాన్ని అధిగమించామని ఉద్ఘాటించారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యానించారు. తాము లెక్కలు మాత్రమే చెప్పడం లేదని.. ఆచరణలో చేసి చూపించామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ పాలసీలు ఉంటాయని వివరించారు. ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నా.. భారత్‌లో 7.7శాతం వృద్ధి రేటు ఉందని పేర్కొన్నారు.సామాన్యులపై భారం తగ్గించేందుకు కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వృద్ధిరేటు కంటే ఎన్డీఏ హయాంలోని 12 ఏళ్లలో వృద్ధిరేటు తేలిపోయిందని అన్నారు. దేశంలో మావోలను అంతం చేశామని తెలిపారు. నేషన్ ఫస్ట్ నినాదంతో పనిచేస్తున్నామని వివరించారు. దేశ భవిష్యత్తు కోసం కఠిన నిర్ణయాలకూ కూడా వెనుకాడమని చెప్పారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. ట్రిపుల్ తలాక్ చట్టం తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఆర్టికల్ నంబర్- 370ని రద్దు చేశామని అన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపామని చెప్పుకొచ్చారు. తనకు పార్టీ కంటే.. దేశ ప్రజలే ముఖ్యమని స్పష్టం చేశారు. తమది లెక్కల ప్రభుత్వం కాదని.. ఆచరణాత్మక ప్రభుత్వమని ఉద్ఘాటించారు. దేశంలో డిజిటల్ పేమెంట్లను ప్రోత్సహించామని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రపంచమంతా ఇప్పుడు భారత్‌వైపు చూస్తోందని తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా.. భారత్ మారడానికి మరింత వేగంగా పనిచేయాల్సిన అవసరం ఉందని వివరించారు. విదేశాలపై ఆధారపడటం తగ్గించుకోవాలని సూచించారు. మేడ్ ఇన్ ఇండియా నినాదం సాకారమవుతోందని అన్నారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నౌకలు తయారు చేస్తున్నామని తెలిపారు. అణుఇంధన ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని సూచించారు. డేటా సెంటర్ల హబ్‌గా భారత్ మారుతోందని వ్యాఖ్యానించారు.

## జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డమీద

(మొదటి పేజీ తరువాయి)

జనసేనకు ఉందని ప్రస్తావించారు. వాళ్లు ఉత్సాహంగా ఉన్నప్పుడు.. వారి కోసం పనిచేయొద్దా? అని ప్రశ్నించారు. కర్ణాటక, తమిళనాడులో ఉన్నవారి కోసం ఏమైనా చేయాలి కదా అని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర విభజనకు కాదని.. విభజన జరిగిన తీరుకు తాను వ్యతిరేకమని స్పష్టం చేశారు. తెలంగాణలోకి తనను రావొద్దనడం తన ప్రాథమిక హక్కుకి భంగం కలిగించినట్లేనని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఏనాడూ ఇలా మాట్లాడలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు మొదలయ్యాయని విమర్శించారు. '13 నెలలుగా నన్ను పర్సనల్‌గా టార్గెట్ చేస్తే.. తెలంగాణ మీ అయ్య జాగీరా అని అనడం తప్పా?' అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇకపోతే ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదని, అలా విభజన రేఖ గీయకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ భావన పెరిగితే దేశానికి ప్రమాదకరమని చెప్పారు. సమస్యలుంటే ఎక్కడైనా వాటిపై మాట్లాడొచ్చన్నారు. సీఎం హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడకూడదని హితవు పలికారు. విభజనవాదం దేశానికి మంచిది కాదు. 570కి పైగా సంస్థానాలను కష్టపడి విలీనం చేస్తే దేశం ఇలా ఉంది. నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు. అలా అయితే, రాహుల్ గాంధీకి దక్షిణాదితో సంబంధం లేదని చెప్పాల్సి ఉంటుంది. రాజకీయాలు మారాలని, ప్రాంతీయ వివక్ష, విధ్వంసకర ధోరణి ఉండకూడదని యువత కోరుకుంటోంది. చెప్పే మాటల్లో అర్థం, హేతుబద్ధత ఉండే నాయకులే యువతకు కావాలి. తమ సమస్యలు తెలుసుకొని, పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలని కోరుకుంటున్నా. అక్కడ పోటీ చేయాలని మా పార్టీ నేతలు కోరారు. నేనెప్పుడు, ఎక్కడికి వెళ్లాలో ఇతర వ్యక్తులు చెప్పలేరు. ఈ దేశం నాది.. ఎక్కడికైనా వెళ్లవచ్చనే ఉద్దేశంతోనే జాగీర్ అనే పదం వాడా. రాష్ట్ర విభజనకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు.. చేసిన తీరునే వ్యతిరేకించా'అని పవన్ తెలిపారు.వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఏపీకి కేంద్రం రూ.7,707.21 కోట్లు కేటాయించడంపై పవన్ కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే మూడో అత్యధిక కేటాయింపును ఏపీ దక్కించుకుందన్నారు. ఉపాధి పనుల్లో పారదర్శకతతో పాటు సమర్థవంతమైన నిర్వహణకు ఇది నిదర్శనంగా అభివర్ణించారు. కేంద్రం ఇస్తున్న నిధులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాయని, ప్రజల జీవనోపాధిని మెరుగుపరుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తామంటే బండకేసి కొడతారు

(మొదటి పేజీ తరువాయి)

ధ్వజమెత్తారు. అభివృద్ధి జరగొద్దని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఇప్పుడు ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. మారీచుడు, సుభాహు జనంలోకి వచ్చారని సెటైర్లు గుప్పించారు. వీళ్లంతా కలిసి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. కడుపునిండా విషం నింపుకొని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏడ్చేవాళ్లు ఏడవండి.. తాము అభివృద్ధి చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నిన్న 2 గంటల వర్షానికే హైదరాబాద్ వరదమయమైందని చెప్పుకొచ్చా రు. ఇదేనా మీ పదేళ్ల అభివృద్ధి? అని ప్రశ్నించారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బతుకమ్మ కుంట ఏమైనా ఎడ్ల సుధాకర్ తాత ఆస్తినా అని ప్రశ్నించారు. అంబర్‌పేటలో ఉన్న బతుకమ్మకుంటను ఎడ్ల సుధాకర్‌కు కేసీఆర్ రాసిచ్చారు. ఆనాటి నాయకులు ప్రభుత్వ భూముల్ని ఆక్రమించారు. అందుకే, హైడ్రాతో అక్రమ కట్టడాలను తొలగిస్తున్నాం. చెరువులను పునరుద్ధరిస్తున్నాం. లేక్ ఎకానమీ సృష్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రపంచదేశాలను ఇక్కడికి రప్పించాం. డిసెంబర్‌లోనూ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కబ్జాకోరులు బాధపడినా పర్వాలేదు.. తమ ప్రయత్నం ఆగదని తేల్చిచెప్పారు. కబ్జాకోరుల కోరలు పీకుతాం.. తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. తెలంగాణకు 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం నిలుస్తుందని పేర్కొన్నారు. టోక్యో, సింగపూర్‌తో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా ఫ్యూచర్ సిటీ అని ఉద్ఘాటించారు. ప్రపంచ దేశాలను ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తున్నామని వివరించారు. ఫ్యూచర్ సిటీలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం మన కోసం మాత్రమే కాదు.. మొత్తం ప్రపంచానికని అన్నారు. 150 రోజుల్లోనే ఈ కార్యాలయ నిర్మాణం పూర్తి చేశామన్నారు. వచ్చే ఎనిమిదేళ్లలో న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తామని చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీకి ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ నగరాన్ని విస్తరించడం వల్లే ప్రపంచపటంలో ప్రత్యేక స్థానం లభించింది. బంగారం ధర కంటే రంగారెడ్డి భూముల ధరలే ఎక్కువ. ఆనాటి నిజాంలు, కులీకుతుబ్ షా హైదరా బాద్ నగరాన్ని అనేకసార్లు విస్తరించారు. హైటెక్‌సిటీ, ఓఆర్ఆర్, జీనోమ్ వ్యాలీని అడ్డుకోవాలని చాలా మంది కుట్రలు చేశారు. నగరాన్ని విస్తరించకపోతే 10లక్షల మంది ఐటీ నిపుణులు రాణించేవారా అని అన్నారు. ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు. ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారు. ఇలాగే ప్రవర్తిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదని హెచ్చరించారు.

## 2027 వేసవి నాటికి మెడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

పునరుద్ధరణ ప్రణాళికల పురోగతిని బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాలు పూర్తవుతాయని, అనంతరం సేకరించిన నివేదికలను కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థలకు పంపుతామని తెలిపారు. వాటి సూచనల మేరకు 2026 సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్లను ఖరారు చేస్తామని చెప్పారు. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్ తొలి వారంలో పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని, ఒకే పని సీజన్‌లో పనులు పూర్తి చేసి 2027 వేసవి నాటికి బ్యారేజీలను తిరిగి అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. హైడ్రాలజికల్ అధ్యయనాలతో పాటు జియోటెక్నికల్ బోర్‌హోల్ పరిశోధనలు, ఇతర సాంకేతిక పరీక్షలను వేగవంతం చేశామని తెలిపారు. ప్రస్తుతం మూడు బ్యారేజీల్లో ఉఖ్ఖీ పరీక్షలు 90 శాతం వరకు పూర్తయ్యాయని, బోర్‌హోల్ మరియు జియోటెక్నికల్ పరిశోధనలు 80 శాతం వరకు పూర్తయ్యాయని చెప్పారు. జూన్ చివరి నాటికి అన్ని పరీక్షలు, పరిశోధనలు పూర్తవుతాయని వెల్లడించారు. భవిష్యత్తులో ఈ తరహా నష్టం పునరావృతం కాకుండా ఉండేందుకు 40 నుంచి 80 మీటర్ల లోతు వరకు బోర్‌హోల్స్ తవ్వి భూగర్భ పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు. కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థల ఆమోదం వచ్చిన తర్వాతే పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలకుల తప్పుడు నిర్ణయాలు, లోపభూయిష్ట విధానాలు, నిర్మాణ లోపాల కారణంగానే మెడిగడ్డతో పాటు ఇతర బ్యారేజీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 2023 అక్టోబర్‌లో జరిగిన నష్టం గత ప్రభుత్వ హయాంలోనే జరిగింది. అనంతరం నిర్వహించిన విచారణల్లో జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ, న్యాయ కమిషన్ పలు నిర్మాణ, డిజైన్, నిర్వహణ లోపాలను గుర్తించాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.38,000 కోట్ల అంచనా వ్యయంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించిందని గుర్తు చేశారు. 2014 నాటికే దాదాపు మూడోవంతు పనులు పూర్తయ్యాయని చెప్పారు. అదే ప్రాజెక్టును కొనసాగించి ఉంటే 2016-17 నాటికే పూర్తయి సుమారు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని పేర్కొన్నారు.అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రీ-డిజైన్ పేరుతో ప్రాజెక్టు అంచనాలను భారీగా పెంచిందని విమర్శించారు. రూ.38,000 కోట్లతో ప్రారంభమైన ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం లక్ష కోట్ల రూపాయలు దాటిందని, కాగ్ అంచనాల ప్రకారం అది రూ.1.45 లక్షల కోట్ల వరకు చేరే అవకాశం ఉందని తెలిపారు. ఇంత భారీ ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ 2023 డిసెంబర్ 7 తర్వాత మూడు బ్యారేజీలు వినియోగంలో లేకపోవడం అత్యంత దురదృష్టకరమైన పరిణామంగా ఆయన అభివర్ణించారు.

## ప్రధానిగా 12 ఏళ్ల పదవీకాలం పూర్తి

### - మోడీకి అభినందనలు తెలిపిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,జూన్ 10 :** ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మోదీకి అభినందనలు తెలిపారు. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకానికి ఈ మైలురాయి నిదర్శనమని కొనియాడారు. ఆయన పాలనలో దేశం అన్నిరంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం చేపట్టిన విస్తృతమైన సంక్షేమ కార్యక్రమాలు అట్టడుగు స్థాయి ప్రజలకు కూడా అభివృద్ధి ప్రయోజ నాలు సమానంగా అందించేలా చేశాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పీఎం-జన్మన్, ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ లకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందని ముర్ము వెల్లడించారు. ఆదివాసీల కోసం ఏర్పాటుచేసిన పథకాలు ఇవని తెలిపారు. మోదీ స్ఫూర్తిదాయక ప్రస్థానం భావితరాల్లో భారతదేశపు బలమైన ప్రజాస్వామ్య సంప్రదాయాలపై ఆశను.. నూతన విశ్వాసాన్ని నింపుతుందని రాష్ట్రపతి కొనియాడారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ దార్శనికతతో ప్రధాని దేశాన్ని మరింత ముందుకుతీసుకువెళ్తారని విశ్వాసం వ్యక్తంచేశారు.

## ప్రధాని మోడీ సరికొత్త రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందిస్తున్న రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. 'రాబోయే 2047 సంవత్సరం వరకూ నరేంద్ర మోదీయే దేశ ప్రధానిగా కొనసాగాలి. విప్లవాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్టలు శరవేగంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్‌ను 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడం ఖాయం' అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందించారు. ఆ వివాదం పూర్తిగా ఎన్నికల కమిషన్ పరిధిలోని అంశమని, చట్టప్రకారం ఈసీనే దానిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

## మెట్రో స్టేషన్ల కింద లీజుకు ఎలా ఇస్తారు

**హైదరాబాద్,జూన్ 10 :** మెట్రోస్టేషన్ల కింద పాదచారుల కోసం కేటాయించిన ఫుట్‌పాత్ ప్రాంతాల్లో స్టాళ్ల ఏర్పాటుపై తెలంగాణ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పాదచారులు నడిచే ప్రాంతాలను లీజుకు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై న్యాయ స్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విచారణ సందర్భంగా న్యాయవాది విజయ్ గోపాల్ కోర్టుకు వివరాలు సమర్పించారు. మెట్రోస్టేషన్ల కింద ఏర్పాటు చేసిన స్టాళ్ల విషయంలో ఇప్పటికే జీహెచ్ఎం సీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. అలాగే వీధి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటున్న జీహెచ్ఎంసీ, మెట్రోస్టేషన్ల కింద ఉన్న వాణిజ్య స్టాళ్ల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో హైకోర్టు ఫుట్‌పాత్ స్థలాన్ని లీజుకు లేదా అద్దెకు ఎలా ఇస్తారని ప్రశ్నించింది. పాదచారుల కోసం ఉద్దేశిం చిన ప్రాంతాల్లో వాణిజ్య కార్యకలాపాలకు అనుమతి ఇవ్వడం ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తుందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ అంశంపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యల వివరాలను సమర్పించాలని ఆదేశించింది. ఈ ఫిర్యాదుపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టారో పూర్తి నివేదికను సమర్పించాలని జీహెచ్ఎంసీ, హెచ్ఆర్ఎంఎల్‌లకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో విచారణను 17వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మెట్రోస్టేషన్ల కింద ఏర్పాటు చేసిన స్టాళ్ల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## ఘనా పారిశ్రామికాభివృద్ధికి 'తెలంగాణ' మార్గనిర్దేశం

(మొదటి పేజీ తరువాయి)

హామీ ఇచ్చారు. ఆ దేశ ప్రెసిడెన్షియల్ అడ్వైజర్ ఆగస్టస్ ఒబువాడుం టానో నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం సచివాలయంలో బుధవారం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'తెలంగాణ-ఘనా' మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఘనా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 24 అవర్ ఎకానమీ అండ్ యాక్సలరేటెడ్ ఎక్స్ పోర్ట్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం, ఫార్మా హబ్ ఏర్పాటు తదితర అంశాలను ఆగస్టస్ ఒబువాడుం టానో వివరించారు. ఘనా పారిశ్రామిక, ఆర్థిక పరివర్తనకు సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబును విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఆనతికాలంలోనే పారిశ్రామికరంగంలో తెలంగాణ అద్భుతమైన వృద్ధిని నమోదు చేసిందన్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్ తదితర రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగిందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ పాలసీ'లను ఆయన వివరించారు. ఫార్మాస్యూటికల్ మ్యానుఫ్యాక్చరింగ్, రీసెర్చ్, వ్యాక్సీన్ల తయారీ, గ్లోబల్ సప్లై చైన్ నిర్వహణ, లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణకున్న అంతర్జాతీయ నైపుణ్యాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఘనా ప్రతినిధులకు చెప్పారు. ఘనా పారిశ్రామిక, ఆర్థిక పరివర్తనలో తెలంగాణ ఒక నమ్మకైన భాగస్వామిగా ఉంటుందని భరోసానిచ్చారు.

## పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక

(మొదటి పేజీ తరువాయి)

కాపాడాలన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణకు పీసా చట్టం కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభించి... ప్రసంగించారు. పీసా చట్టంపై అధికారులు, ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన అవసరమని తెలిపారు. పీసా కేవలం చట్టం కాదని.. ఆదివాసీల స్వయం నిర్ణయాధికారానికి రక్షణ కవచమని వెల్లడించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని.. గ్రామసభలే ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలని మంత్రి తెలిపారు. సహజ వనరులపై గ్రామసభల నిర్ణయాధికారాన్ని పీసా చట్టం కల్పించిందన్నారు. చట్టం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి కార్పొరేట్ల చేతుల్లోకి సహజ వనరులు వెళ్లకూడదన్నారు. పీసా చట్ట స్ఫూర్తిని అర్థం చేసుకుని అమలు చేసినప్పుడే ఆదివాసీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సర్పంచులు గ్రామాభివృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి గ్రామసభల బలోపేతంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. గిరిజన హక్కుల పరిరక్షణ తనకు ప్రత్యేక బాధ్యతగా చెప్పుకొచ్చారు. ఉన్నవారి కోసం కాదు.. లేని వారి కోసం పనిచేయడమే ప్రజాసేవ అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇంకా ప్రాథమిక సదుపాయాల కొరత ఉందని సీతక్క వెల్లడించారు. గుట్టలు కరిగిపోతున్నాయని.. సహజ వనరులు క్షీణిస్తున్నాయన్నారు. గ్రామ పంచాయతీలు, గ్రామసభలను మరింత బలోపేతం చేయాలన్నారు. పీసా అమలులోని సవాళ్లకు వర్క్‌షాప్ చర్చలు పరిష్కార మార్గాలు చూపాలని తెలిపారు. 'సర్పంచ్ సంవాద్' ద్వారా 4,500 మంది సర్పంచులు ఒకే వేదికపైకి వచ్చారన్నారు. సాంకేతికతతో గ్రామీణ పాలనను మరింత సమర్థవంతం చేస్తున్నామని తెలిపారు. పీసా అమలు పుస్తకాలకే పరిమితం కాకూడదని.. గ్రామస్థాయిలో ఫలితాలు కనిపించాలన్నారు. ఆదివాసీల స్వపరిపాలన స్ఫూర్తిని కార్యరూపంలోకి తీసుకురావాలని తెలిపారు.

# వికసిత్ భారత్ లక్ష్యం గా వికాస్ యాత్ర

● బిజెపి మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్







**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి జూన్ 10:** నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి గ్రామంలో భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఎన్నికై సుదీర్ఘకాలం పాటు దేశానికి నిరంతరాయంగా సేవలు అందించిన నాయకుడిగా చారిత్రక రికార్డు సృష్టించారని వైద్యనాధ స్వామి ఆలయంలో అర్చకులు పురాణం దివాకర్ అయ్యగారు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, అనంతరం వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు,ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న 4,398 రోజుల రికార్డును మోదీ అధిగమించి, ఎన్నికై సుదీర్ఘకాలం పాటు ప్రధానమంత్రిగా కొనసాగిన రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు.ప్రభుత్వాధినేతగా రికార్డు: గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా కలిపి విరామం లేకుండా 8,931 రోజుల పాటు ఒక ఎన్నికైన ప్రభుత్వానికి అధినేతగా కొనసాగారు. ఈ రికార్డుతో దేశంలో అత్యధిక కాలం పాలించిన ప్రభుత్వాధినేతగా నిలిచారు.వరుసగా మూడు సార్వత్రిక ఎన్నికల్లో 2014, 2019, 2024 విజయం సాధించి, పూర్తి కాలం పాటు ప్రభుత్వాన్ని నడిపి మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అరుదైన రికార్డు ఆయనకె సొంతమని అన్నారు ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, మండల అధికార ప్రతినిధి సూరెపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినూద్దీన్,పుట్టా సత్యనారాయణ,కట్టా అప్పారావు, ఎలిగేటి నర్సింహారావు, ఎలిగేటి వెంకటేష్, దేశబోయిన వేణు,అల్లు కృష్ణారావు జోగుపర్తి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆహ్వానం

● అందోల్ - జోగిపేట్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు ) కు ఆహ్వాన పత్రిక



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 10 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని నేటివ్ ఇండియా ఛానల్ ఆఫీస్‌లో 14-06-2026న జరగబోయే తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TYJF) ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జోగిపేట్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు ఆకుల సత్యనారాయణను కలిసి కార్యక్రమ వివరాలను తెలియజేసి అధికారిక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. యువ జర్నలిస్టుల అభివృద్ధి, గుర్తింపు మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు, ఫెడరేషన్ సభ్యులు, యువ నాయకులు పాల్గొననున్నారు. మీడియా రంగంలో పనిచేస్తున్న యువతకు గుర్తింపు కల్పించడంతో పాటు వారి వృత్తి అభివృద్ధికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.కార్యక్రమ ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయని, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ యువజన నాయకుడు చోటు ఖాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు





**మన సమగ్ర ప్రజావాణి జూన్ 10 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చోటు ఖాన్ పుట్టినరోజు సందర్భంగా జోగిపేట్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి,మిఠాయిలు తినిపిస్తూ జన్మదిన వేడుకలను ఆనందంగా నిర్వహించారు.ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ, యువతలో చోటు ఖాన్ చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందారని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.చోటు ఖాన్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకుల సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని చోటు ఖాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఉప్పుసాక గ్రామపంచాయతి సర్పంచ్ వర్ష మంగమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహణ,.

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న బూర్గంపాడు ఎంపీడీవో జమాలారెడ్డి,.





**భూర్గంపాడు మండలం/మన ప్రజావాణి /జూన్10** బూర్గంపాడు మండలం ఉప్పసాక గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉప్పుసాక గ్రామపంచాయతీలో సర్పంచ్ వర్షమంగమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బూర్గంపాడు ఎంపీడీవో జమలరెడ్డిగారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రభుత్వ నుండి అందుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందాలని అన్నారు. దశలవారీగా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవానికి అందజేస్తామన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణం విషయంలో ఎటువంటి అపోహలను నమ్మకూడదన్నారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి గుర్తించి ఇందిరమ్మ ఇల్లు వర్తింపచేస్తామన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగునీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలో ప్రజలకు ఏ సమస్య ఉన్న సర్పంచ్ మరియు సెక్రెటరీ గారి ద్వారా తన దృష్టికి తీసుకురావాలన్నారు. హౌసింగ్ శాఖ ఏఈ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణ సంబంధించి బిల్లుల విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగినటువంటి వాటికి సంబంధించిన బిల్లుల విషయంలో 99 శాతం బిల్లులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి సమస్య అయినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. సర్పంచ్ వర్షమంగమ్మ , ఉప సర్పంచ్ పోదాం సుధాకర్, వార్డ్ మెంబర్ కొరస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఊరికి ప్రధాన సమస్య అయిన బీటీ రోడ్డు నిర్మాణం పినపాక పట్టి నగర్ నుండి ఉప్పుసాక వరకు చేపట్టాలన్నారు. మరియు మిగిలి ఉన్న పోడు భూములు మరియు సాదాబైనామా భూముల సమస్యలను పరిష్కరించాలన్నారు. మరియు వర్షాకాలం సమీపిస్తున్న వేళ పంచాయతీకి రావాల్సిన అన్ని విధాలా ఆర్థిక వనరులను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, స్థానిక సర్పంచ్ వర్ష మంగమ్మ గారు ఉప సర్పంచ్ పోదాం సుధాకర్ గారు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్ గారు, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, కొరస వెంకటేశ్వర్లు , అజ్మీరా బాబురావు, బొల్లి రామకృష్ణ మడకం అరుణ, ధరావత్ జానకి రాంబాబు, బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస లక్ష్మయ్య గారు, మాజీ ఎంపిటిసి పాయం పెద్ద వీరయ్య గారు, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాయం రాజారావు గారు, అంగన్వాడి టీచర్లు ఆయాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# మృగశిర కార్తె లో తొలకరి పలకరింపు



● ఎండల నుంచి కాస్త ఉపశమనం

**మంథని నియోజక వర్గం, జూన్ 10, ప్రజావాణి:**సోమవారం మృగశిర కార్తె ప్రారంభం రోజున సాయంత్రం మంథని నియోజకవర్గంలో పలుచోట్ల తొలకరి చినుకులు పలకరించాయి.తొలకరి తొలకరింపుతో ఎండల నుంచి ఉపశమనం లభించిందిఎన్నో రోజులుగా మండిపోతున్న ఎండలకు తొలకరి జల్లులు ఉపశమనం కలిగించాయి. పలుచోట్ల కురిసిన వర్షంతో ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ప్రజలు వేడి నుంచి ఉపశమనం పొందగా, రైతుల్లోనూ ఆశలు చిగురించాయి. పొలాల సిద్ధీకరణ పనులు ప్రారంభించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే, కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఆధ్వర్యములో పలు వార్డులలో కౌన్సిల్ సమావేశాలు

● మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 10:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' చివరి దశలో భాగంగా బుధవారం పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు వెంటనే వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అలాగే రోడ్లపై, డ్రైనేజీల్లో చెత్త వేయకూడదని, అలా చేయడం వల్ల వర్షపు నీరు నిలిచి ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉందని తెలిపారు. మున్సిపల్ యాక్ట్-2019 నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కౌన్సిలర్ మంథని నర్సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాబోయే కాలంలో పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కౌన్సిలర్ తిర్రి శ్రీలత మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల ub పథకం కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు మంథని నర్సింగ్, తిర్రి శ్రీలత, వార్డు అధికారి అనూష, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడుంబా తయారీదారులపై ఎక్సైజ్ శాఖ ఆకస్మిక దాడులు

● ముగ్గురిని అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్



**బెజ్జంకి,జూన్ 10(ప్రజావాణి ):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో హుస్నాబాద్ ఎక్సైజ్ ఎస్సై రూప ఆధ్వర్యంలో గుడుంబా తయారీదారులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో గుడుంబా తయారీకి పాల్పడుతున్న ముగ్గురిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.తోటపల్లి గ్రామానికి చెందిన సంపంగి సమ్మవ్వ (భర్త సంపత్, 36), బెజ్జంకి గ్రామానికి చెందిన దొడ్ల రేణుక (భర్త లక్ష్మణ్, 50), వడ్లూర్ గ్రామానికి చెందిన దున్నపోతుల లచ్చవ్వ (భర్త కొమురయ్య) అక్రమంగా గుడుంబా తయారీ చేస్తున్నట్లు గుర్తించిన ఎక్సైజ్ అధికారులు వారిని అదుపులోకి తీసుకుని బెజ్జంకి తహసీల్దార్ శ్రీకాంత్ ఎదుట బైండోవర్ చేశారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ అక్రమంగా గుడుంబా తయారీ, నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాల్లో గుడుంబా నిర్మూలన కోసం తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు అక్రమ మద్యం తయారీ,విక్రయాలపై సమాచారం అందించి,పోలీసులకు సహకరించాలని కోరారు.

# పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో కీలక పరిణామం...!

■ పందిళ్ళపల్లి బొప్పారం గ్రామాల మత్స్యకారుల సర్వసభ్య సమావేశం

■ సంఘం పరిధిలో కుంటలపై పట్టు వీడని మత్స్యకారులు

■ కొనసాగుతున్న ప్రతిస్తంభన.. పట్టించుకోని జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు...?


పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ లో ప్రక్షాళన జరిగేనా...!

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి గత ఆరు నెలలుగా మత్స్యకారులు మెజార్టీ ప్రకారం వ్యవహరిస్తూ ఈ ఏడాది నుండి కాంట్రాక్టర్కు చేపల చెరువు లీజుకి ఇచ్చేది లేదంటూ మరియు పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ పరిధిలో ఉన్న పెద్ద చెరువుతోపాటు ఊరకుంట మరో రెండు కుంట లు ప్రభుత్వ రికార్డులు ఆదేశాల ప్రకారం విలీనం అయిన నేపథ్యంలో పందిళ్ళపల్లి బొప్పారం గ్రామాలకు చెందిన మత్స్యకారులు హక్కుల కోసం జిల్లా స్థాయి అధికారులను పలుమార్లు కలిసి వినతి పత్రాలు సమర్పించారని తెలిసింది. సొసైటీలోని కొందరు ఊరకుంట తో పాటు కొన్ని కుంటలను తమ కబంధహస్తాలలో బందీగా చేసి కొన్ని సంవత్సరాలుగా మత్స్యకారులకు ప్రధానంగా పందిళ్ళపల్లి బొప్పారం గ్రామాలకు చెందిన మత్స్యకారులకు అన్యాయం చేస్తున్నారని గత సంవత్సరం నుండి జిల్లా రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదులు అందుతున్నప్పటికీ నేటికీ జిల్లా మత్స్యశాఖ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం విశేషం. దీంతో మంగళవారం మరో మారు పందిళ్ళపల్లి బొప్పారం మత్స్యకారులు పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు ఆమోదించినట్లు తెలిసింది. ఇప్పటికైనా జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు ప్రభుత్వం స్పందించి పందిళ్ళపల్లి బొప్పారం మత్స్యకారులకు న్యాయం చేయాలని పలువురు జిల్లా మత్స్యకారులు కోరుతున్నారు.

# ప్రజవాణి కథనంతో కదిలిన అధికారులు






టేక్ డైవర్షన్ బోర్డులు, భారీకేడ్లు ఏర్పాటు చేయాలి :భాజపా మండల అధ్యక్షులు పారెల్లి మహేష్

**చిలుకూరు జూన్ 10(ప్రజావాణి):** జూన్ 6వ తారీఖున డైవర్షన్ బోర్డులు, భారికేడ్లు ఏర్పాటు చేయాలి అనే వార్త ప్రచురితం కావడంతో చిలుకూరు బేతవోలు రహదారి మధ్యలో ముక్క్యాల కెనాల్ బ్రిడ్జి నిర్మాణంలో ప్రమాద సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతుందని భాజపా మండల అధ్యక్షులు పారేల్లి మహేష్ ప్రజవాణి తో ఆవేదన వ్యక్తం చేయగా ప్రచురితం కావడంతో స్పందించిన అధికారులు గత అర్ధరాత్రి ప్రమాద సూచికలు భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. భద్రత ఏర్పాట్లను పరిశీలించిన మహేష్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు,ఇరిగేషన్ ఈఈ సత్యనారాయణ కి,ఏఈ రామిశెట్టి మానసకి, తక్షణమే స్పందించిన జిల్లా ఇరిగేషన్,అండ్ బి అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి రామినేని నరసింహా వర్మ, కొండా శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ముక్కా భాగ్యరేఖ,ఎల్లయ్య ,బేతవోలు గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగె సురేష్,గణపరపు నాగరాజు బూత్ అధ్యక్షులు నునావత్ నరేష్, బాదే మల్లికార్జున్,బానోతు సందీప్, పుట్టపాక నవీన్ మేకపోతుల నవీన్, లిక్కి మహేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**బెజ్జంకి,జూన్ 10(ప్రజావాణి ):**రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు భారీ గజమాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, తనపై ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని,ప్రజల ఆశీర్వాదంతో మరింత సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గుడెల్లి శ్రీకాంత్, డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గురువారం,
జూన్ 11, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలే నాణ్యమైన విద్యకు చిరునామాలు

- కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. ఆడెపు లక్ష్మీనారాయణ



**మంథని నియోజక వర్గం, జూన్ 10, ప్రజావాణి:** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా జూన్ 6 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న ప్రవేశాల నమోదు కార్యక్రమం (ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్) నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. ఆడెపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు నాణ్యమైన విద్యకు చిరునామాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ గ్రామాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారిని కళాశాలలో చేరేందుకు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో దోస్తు కోఆర్డినేటర్ కర్నాటి కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, బోధనేతర సిబ్బంది సుధాకర్,రాజు, దుర్గరాజు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గుల్లకోటలో ఘనంగా 'ప్రజాపాలన ప్రగతి' గ్రామసభ

- అభివృద్ధి పనులపై గ్రామస్తులతో ముఖాముఖి
- పాల్గొన్న మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూన్ 10 (ప్రజావాణి):**'99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మండలంలోని గుల్లకోట గ్రామంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధే లక్ష్యంగా చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ... గత కొంతకాలంగా గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను గ్రామస్తులకు వివరించారు. రాబోయే రోజుల్లో చేపట్టబోయే ప్రణాళికలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం మంజూరు చేయనున్న పనుల గురించి క్లుప్తంగా వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ గ్రామసభలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపీడీవో కృపాకర్, ఎమ్మార్వో అనిల్, ఎస్ఐ ఉదయ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్ తదితరులు తమ శాఖల పరంగా గ్రామంలో జరుగుతున్న పనుల గురించి సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరిగెల జయవ్వ రవి, వార్డు సభ్యులు మూల ప్రశాంత్, జైనపురం తిరుపతి, బిసగోని అంజలి తిరుపతి, రామగిరి రజిత, పాలకుర్తి తిరుపతి, జక్కుల మల్లేశ్వరి స్వామి, గౌరు చంద్రమౌళి, గొల్లపల్లి నాగలక్ష్మిలతో పాటు ఏఈఓ లావణ్య, హెల్త్ సెంటర్ అధికారి రక్షిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సీఏలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బహదూర్ ఖాన్ ఫంక్షన్ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల పరిశీలన








**మన సమగ్ర ప్రజావాణి జూన్ 10 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**అందోల్–జోగిపేట పట్టణ అభివృద్ధిలో భాగంగా మంజూరైన నిధులతో చేపట్టనున్న నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు),మున్సిపల్ కమిషనర్ తిరుపతి పరిశీలించారు.పట్టణంలోని బహదూర్ ఖాన్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం రూ.3 కోట్ల నిధులు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.49 లక్షల నిధులు మంజూరుకాగా, ఆయా పనుల పురోగతి, నిర్మాణానికి అనుకూల స్థలాలు, అవసరమైన సౌకర్యాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని, నిర్మాణాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేందుకు ఈ భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు. మంజూరైన నిధులను సద్వినియోగం చేసి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# వ్యవసాయమార్కెట్ సాధారణ సమావేశానికి హాజరైన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- వ్యవసాయ మార్కెట్.చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి





**జమ్మికుంట జూన్ 10 (ప్రజావాణి )**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద మార్కెట్లో ఒకటైన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో రైతులకు అన్ని విధాలుగా పాలకవర్గం అండగా ఉంటుందని తెలుపుతూ రానున్న వర్షాకాలం వేసేటువంటి పంటలకు సంబంధించిన విత్తనాలు నాణ్యమైనవి ఎంచుకొని మంచి దిగుబడి వచ్చేటువంటి పంటలను ఎంచుకొని సకాలంలో ఎరువులు అందించి మంచి దిగుబడితో కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని రైతులకు సూచించారు అనంతరం జమ్మికుంట నుండి బదిలీపై వెళ్తున్న ఉద్యోగి విజయ్ ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై వార్డు స్థాయి సమావేశం

**మన సమగ్ర ప్రజావాణి జూన్ 10 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 14, 15, 17, 18, 19 వార్డులకు సంబంధించిన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా వార్డుల అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.అధికారులు మాట్లాడుతూ ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లక్ష్యాలను ప్రజల సహకారంతో విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి వార్డులో గుర్తించిన సమస్యలను నిర్ణీత గడువులో పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు ) మున్సిపల్ కమిషనర్ తిరుపతి, టౌన్ ఎస్సై పాండు, కో ఆప్షన్ మెంబర్ జిశాన్, కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రత్యేక అధికారులు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొని వార్డుల వారీగా చేపట్టాల్సిన పనులపై సూచనలు, సలహాలు అందించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.









# ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల వసూళ్లను ప్రభుత్వం అరికట్టాలి

- తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్

**తొర్రూర్ జూన్ 10 (మన సమగ్ర ప్రజావాణి )**తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలు అక్రమ ఫీజు వసూలు దందాను అరికట్టాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ అన్నారు. బుధవారం పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జూన్ మొదటి వారం నుంచి అకాడమిక్ ఇయర్ ప్రారంభం కావడంతో విద్యార్థుల, తల్లిదండ్రుల నుండి పాఠశాల యాజమాన్యాలు అధిక ఫీజు వసూళ్లకు తెగబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు వీరి యొక్క ఫీజుల మోతకు ఉక్కిరిబిక్కిరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రైమరీ క్లాస్ నుండి టెన్త్ క్లాస్ వరకు 75 వేల నుండి లక్ష రూపాయల వరకు వసూళ్లకు పాల్పడుతున్నారని, ఆయన తెలిపారు. అదేవిధంగా పుస్తకాలు పెన్ను పెన్సిల్స్ యూనిఫామ్స్ కూడా పాఠశాలల్లోనే



అమ్మకాలు జరుపుతున్న అధికారులు మాత్రం చోద్యం చూడడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. విద్యను వ్యాపారికరణ చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యొక్క అక్రమ ఫీజు వసూలు దందాను నిలువరించేవారే లేకపోవడం ఏంటని ఉద్ఘటించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టింపు లేకుండా ఉండడం మూలంగానే ఈ పాఠశాల యొక్క అక్రమ ఫీజు వసూలు దందా మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి తమిళనాడు ప్రభుత్వం తరహాలో ప్రైవేటు పాఠశాల ఫీజుల నియంత్రణపై ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. కావున జిల్లా ఉన్నత అధికారులు పాఠశాలల యందు ఫీజు వివరాల బోర్డులను ఏర్పాటు చేసి అధిక ఫీజుల నియంత్రణను అరికట్టి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహానికి ప్రభుత్వం, గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

# బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే బలం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

- మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్.బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు సర్పంచులు

**జమ్మికుంట జూన్ 10 (ప్రజావాణి)**హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే బి ఎల్ ఏల బాధ్యతలు విధులపై స్పష్టత తీసుకురావడం లక్ష్యంగా సర్పంచ్‌లు కౌన్సిలర్లు సర్పంచ్ అభ్యర్థులు, కౌన్సిలర్ అభ్యర్థులతో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమన్వయ సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామాలు వార్డుల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.అలాగే ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని కోరారు. బూత్ స్థాయిలో బి ఎల్ ఏలు చురుకుగా పని చేసి ఓటరు జాబితాల సవరణ పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌లు కౌన్సిలర్లు సర్పంచ్ అభ్యర్థులు కౌన్సిలర్ అభ్యర్థులకు



పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారుఅదేవిధంగా 2026 జూన్ 12న ఎం పి ఆర్.గార్డెన్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఓటరు నమోదు బి ఎల్ ఏ అవగాహన కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి. హరీష్ రావు హాజరుకానున్నారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారుఈ సమావేశంలో సర్పంచ్‌లు కౌన్సిలర్లు మాజీ ప్రజాప్రతినిధులు సర్పంచ్ అభ్యర్థులు కౌన్సిలర్ అభ్యర్థులు





పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జోగిపేట అంగన్వాడి కేంద్రంలో దొంగల బీభత్సం




**మన సమగ్ర ప్రజావాణి జూన్ 10 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** జోగిపేట పట్టణంలో అంగన్వాడి కేంద్రంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. రాత్రి వేళ కేంద్రం తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు అక్కడ ఉన్న సరుకులు, వంట సామగ్రి, ఇతర విలువైన వస్తువులను అపహరించినట్లు తెలుస్తోంది.ఉదయం కేంద్రానికి వచ్చిన అంగన్వాడి సిబ్బంది తాళాలు పగులగొట్టబడిన విషయాన్ని గమనించి వెంటనే అధికారులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు దొంగతనం జరిగినట్లు నిర్ధారించారు.అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందించే పోషకాహార సామగ్రి భద్రతపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వరుసగా జరుగుతున్న చోరీలను అరికట్టడంలో పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, దుండగులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. అంగన్వాడి కేంద్రాలకు తగిన భద్రతా చర్యలు కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి




**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 10. :**గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలం రొంపిగుంట గ్రామంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కొట్టే ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలు సైబర్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ముఖ్యంగా ఎవరికి కూడా ఓటీపీలు చెప్పకూడదని స్పష్టం చేశారు. యువత పెడదారిన పడకుండా చెడు అలవాట్లు గంజాయి మద్యానికి బానిసలు కాకుండా ముందస్తు జాగ్రత్తలను తల్లిదండ్రులు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో గంజాయి అమ్మితే సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోపియంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి,ఉప సర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్, గ్రామ కార్యదర్శి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ జెండా కింద ఏకమవుతున్న ప్రజానాయకులు

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేసిన కాంగ్రెస్ బీజేపీ నాయకులు
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు చేరిక







**జమ్మికుంట జూన్ 10 (ప్రజావాణి)**హుజురాబాద్. యోజకవర్గం లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వం బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమ విధానాల పట్ల ఆకర్షితులై రాజపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారురాజపల్లి గ్రామ సర్పంచ్ కటుకూరి మల్లారెడ్డి, జూపాక సింగిల్ విండో చైర్మన్ అలుమల్ల శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపిఉప సర్పంచ్ శనిగరం అయిలయ్య, వార్డు సభ్యులు ఈర్ల రాజు (బీజేపీ బూత్ అధ్యక్షుడు)ఈర్ల ప్రవీణ్ మునిగాల పోచయ్య, శనిగరపు సమ్మయ్య, నోముల కరుణాకర్ పత్తి శ్రీనివాస్ రెడ్డి శనిగరపు రవి కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షుడు ఎండి రమీజ్ రాజపల్లి సోషల్ మీడియా కాంగ్రెస్ ఇంచార్జ్ చెవుల సాయి కుమార్ తదితరులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారుఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి గ్రామాన విశేష ఆదరణ లభిస్తోందని అన్నారుప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీగా బీఆర్ఎస్ నిలుస్తోందని హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత శక్తివంతంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారుపార్టీలో చేరిన నాయకులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే, వారి చేరికతో రాజపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని,గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరంపై ఎక్సైజ్ పోలీసుల దాడి

- సుమారు 10 లీటర్ల గుడుంబా,తయారీ సామగ్రి స్వాధీనం



**బెజ్జంకి,జూన్ 10 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని చీలాపూర్ పల్లి పరిసర గ్రామంలో అక్రమంగా గుడుంబా తయారీ జరుగుతోందన్న సమాచారంతో హుస్నాబాద్ ఎక్సైజ్ ఎస్సై రూప ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసిఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 10 లీటర్ల గుడుంబాతో పాటు తయారీకి వినియోగిస్తున్న 10 కిలోల బెల్లం,2 కిలోల పటిక, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీ స్థావరాన్ని గుర్తించిన పోలీసులు సంబంధిత వ్యకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో అక్రమ మద్యం తయారీ, విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అక్రమ మద్యం తయారీ,విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని స్థానిక ప్రజలను కోరారు.

# మంత్రి శ్రీధర్ బాబును విమర్శించే స్తాయి మాజీ ఎమ్మెల్యేపుట్ట మధుకు లేదు

- యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ యాదవ్



**జమ్మికుంట జూన్ 10 (ప్రజావాణి):**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు లేదని యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సారాజ్యంలో మంత్రి శ్రీధర్ బాబు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మహానేత శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు టిఆర్ఎస్ పార్టీ లో ఉంటూ ఎన్నో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చరిత్ర నీదని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నువ్వు చేసిన అరాచకాలను బయటపెట్టి కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నిజాయితీ గల నాయకుడిని విమర్శిస్తే ప్రజాక్షేత్రంలో తిరగనీయమని శ్రీధర్ బాబు ను విమర్శించే స్థాయి నీకు లేదని ఆయన హెచ్చరించారు. బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని శ్రీకాంత్ హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి
- పీర్జాదిగూడ పరిధిలో పారిశుద్ధ్య పనుల మెరుగుదల,సీసీ రోడ్ల నిర్మాణంపై జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన: బీఆర్ఎస్ నేతలు



**మేడిపల్లి జూన్ 10(మన ప్రజావాణి)** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు,స్థానిక నాయకులు కలిసి ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ రాధిక గుప్త,బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ఏ.శైలజ లకు వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజా పర్యటనలో భాగంగా పీర్జాదిగూడ,మేడిపల్లి, పర్వతాపురం పరిధిలోని పలు కాలనీలు,బస్తీలను సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని తెలిపారు.

ప్రధానంగా లేవనెత్తిన అంశాలు:

పారిశుద్ధ్య లోపాలు -- దోమల బెడద: అంతర్గత కాలనీల్లో క్రమం తప్పకుండా రోడ్లు ఊడ్చకపోవడం,వీధుల మూలల్లో చెత్త పేరుకుపోవడం వల్ల వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు స్వీపింగ్ యంత్రాల ఏర్పాటు: ప్రధాన రహదారుల శుభ్రత కోసం ఆధునిక రోడ్ స్వీపింగ్ మెషిన్లను వినియోగిస్తే పారిశుద్ధ్య సిబ్బంది అంతర్గత కాలనీల పరిశుభ్రతపై మరింత సమయం కేటాయించే అవకాశం ఉంటుందని సూచించారు. పాత పారిశుద్ధ్య విధానం అమలు: గతంలో ప్రతి పారిశుద్ధ్య కార్మికుడికి నిర్దిష్ట ప్రాంత బాధ్యతలు అప్పగించిన విధానాన్ని తిరిగి అమలు చేసి జవాబుదారీతనాన్ని పెంచాలని కోరారు. పీర్జాదిగూడ గుట్టలో సీసీ రోడ్ల నిర్మాణం: పీర్జాదిగూడ గుట్ట పరిధిలోని ఇరుకైన గల్లీలలో సీసీ రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాల కారణంగా మట్టి కొట్టుకుపోవడం, గుంతలు ఏర్పడటం, ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున తక్షణమే సర్వే నిర్వహించి సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తమ హయాంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,విద్యుత్ స్తంభాలు, స్ట్రీట్ లైట్లు,మంచినీటి పైప్‌లైన్లు,నల్లా కనెక్షన్లు వంటి అనేక మౌలిక సదుపాయాలను ప్రజలకు అందించామని గుర్తుచేశారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు,పారిశుద్ధ్య సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి ప్రజారోగ్యం,ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్దన్ రెడ్డి,మైనారిటి అధ్యక్షుడు జిలాని పాషా,ఆకుల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి..... భవిష్యత్ తరాలకు భరోసానివ్వండి......

- మొక్కలు లేకపోతే -మన మనుగడయే సున్నా....



**ప్రజావాణి మోతే జూన్ 10:** మామిళ్ళగూడెం గ్రామం లోని పల్లే దవాఖాన ప్రాంగాణంలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల ఎస్ ఐ అజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది తొ కలిసి మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి మరియు పచ్చదనాన్ని పెంపొందించ డానికి మొక్కలు నాటడం ఎంతో అవసరం అని,కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంట్లో మొక్కలు నాటలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామసర్పంచ్ నాగమణి వీరస్వామి, కార్యదర్శి కవిత, ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి,వార్డు మెంబెర్స్, ఆశవర్కర్ సుభద్ర,గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు పేరెత్తనిదే పుట్ట మధుకి పూట గడవదు

- మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధిని ఓర్వలేకే పుట్ట మధు విమర్శలు.
- సుందిల్ల కాంగ్రెస్ నాయకుల మండిపాటు.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 10**రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు పై పుట్ట మధు చేసిన అసత్య ఆరోపణలపై వాడు వీడు అంటూ వాడిన భాషపై సుందిల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గద్రేపల్లి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీవేశంలో గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ చైర్మెన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్, ధర్మకర్తల మండలి సభ్యుడు రేకుంట్ల రవి,మాజీ ఉప సర్పంచ్ తాటి సమ్మయ్య గౌడ్,వార్డు సభ్యులు రామగిరి స్టాలిన్,గద్రెపల్లి చంద్రకళ నరేష్ గౌడ్,ఆర్ల సాయి లు మాట్లాడుతూ... నియోజకవర్గంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అసత్య ఆరోపణలు చేస్తున్నారని సుందిల్ల కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమీవేశంలో వారు పుట్ట మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మంత్రి శ్రీధర్ బాబు పేరెత్తనిదే పుట్ట మధుకి పూట గడవడం లేదని. గత మి ప్రభుత్వంలో చేసిన అవినీతి అక్రమాలు,హత్య రాజకీయాలు,అక్రమాలు ప్రజలు మరిచిపోయే స్థితిలో లేరని అన్నారు. నివు ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన మంథని ప్రజలు నమ్మకనే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పిన బుద్ధి రాలేదని,రోజుకో వాదమంటూ పూటకో మాట మాట్లాడుతూ తిరిగే నివు ఉనికి కోల్పోయే ప్రమాదముందని గ్రహించి మంత్రి శ్రీదర్ బాబుపై అసత్య ఆరోపణలు చేస్తున్నావని తెలుసన్నారు. నోరు తెరిస్తే కనీస గౌరవం జ్ఞానం లేకుండా వాడు,వీడు అని ఒక మంత్రిని అంటున్నవంటే నీ సంస్కారం ఎంత గొప్పదో ఒక్కసారి ఆలోచించుకోవాలని,శాంతి భద్రతకు రక్షణగా ఉండే పోలీసులను సైతం దురుసుగా మాట్లాడటం నీ రౌడీ యిజానికి పరాకాష్ట అన్నారు. గ్రామాల్లో ని అడుగులకు మడుగులొత్తే నీ బుడ్డ రాజకీయ నాయకుల రాసలీల కథ చిత్రాలు అందరికీ తెలుసని,మంథని నియోజకవర్గంలో జరుగుతున్న సాగునీటి ప్రాజెక్టులు,రోడ్ల నిర్మాణం, వడ్ల కొనుగోలు,సంక్షేమ పథకాల అమలును చూసి ఆయన అక్కసు వెళ్లగక్కుతున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. గతంలో మంత్రపురి ప్రాంతంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించి రౌడీజం, గుండాగిరి రాజ్యమేలాయని, ఆ పరిస్థితులకు అప్పటి నాయకత్వ వైఫల్యమే కారణమని వారు ఆరోపించారు. ఇప్పుడు ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని,అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఇది చూసి తట్టుకోలేకనే ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామస్థాయిలో గత పాలనలో జరిగిన అవినీతి,మి నాయకులు చేసిన అవినీతి అక్రమాలపై భూముల కుంభకోణాలపై,గ్రామాల్లో జరిగిన ఆర్థిక దోపిడీపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందని, నిరాధారమైన విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని పుట్ట మధుకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుందిల్ల గ్రామ కాంగ్రెస్ శాఖ నాయకులు, యువజన కాంగ్రెస్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా నూతన సభ్యులను సన్మానించిన

- కొండల రాజేందర్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 10:**హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా (హెచ్ఆర్సీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సభ్యుల చేరిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి కొండల రాజేందర్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం, సేవా భావనలను సమాజంలో మరింత బలోపేతం చేయడమే హెచ్ఆర్సీఐ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సంస్థలో నూతనంగా చేరిన సభ్యులు గొప్ప బాధ్యతను స్వీకరించారని, వారి చేరికతో సంస్థ మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారం, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణలో మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మానవ హక్కులు ప్రతి వ్యక్తి గౌరవప్రదమైన జీవనానికి ప్రతీక అని, అన్యాయానికి గురైన వారికి అండగా నిలవడం, హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రతి సభ్యుడి బాధ్యత అని ఆయన అన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా స్ఫూర్తితో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. అనంతరం నూతన సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోర్ట్ జిల్లా అధ్యక్షురాలు జె. శాంత, అడిషనల్ జనరల్ సెక్రటరీ బోగే లింగమూర్తి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ సలీమ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పరి లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీలు అరుణ, సరోజ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు స్వర్ణలత, కల్వల మహేందర్, బోగే కృష్ణవేణి, కొండల అరుణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధన అందరి ధ్యేయం

- బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 10.** బీసీ హక్కుల సాధనకై బీసీలంతా సమైక్యంగా పోరాడాలి అని పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ...జాజుల శ్రీనివాస్ గౌడ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఆయన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం,సమాన హక్కులు, విద్యా,ఉపాధి అవకాశాల కోసం ఆయన చేస్తున్న కృషి అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. జన్మదిన వేడుకలను కేవలం శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా,సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి సందేశం అందిస్తున్నామని నాయకులు తెలిపారు. రోగులకు పండ్లు పంపిణీ చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవడం జరిగిందన్నారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తాటికొండ శంకర్,మచ్చగిరి రాము,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, బొమ్మగాని అనిల్,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రాజ్‌కుమార్,జంగపల్లి అజయ్‌కుమార్,ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు జంగపల్లి పెద్ద శ్రీనివాస్,యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్, బీజేపీ ఉపాధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్,వర్కాపురం మనోహర్,చిప్ప రాజ్‌కుమార్, గన్నవరం నరసయ్య, దయ్యాల సురేష్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పట్లలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంతిని మండలం ఉప్పట్ల గ్రామంలో ఈరోజు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రజా సంక్షేమ పథకం గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచి కాజీపేట వెంకటమ్మ అధ్యక్షత వహించారు గ్రామ ఉపసర్పంచ్ జనగాం శ్రీనివాస్ మరియు వార్డు సభ్యులు మరియు పోలీస్ శాఖ నుండి ఏఎస్ఐ సుదర్శన్ రెవెన్యూ శాఖ నుండి జిపిఓ వనజ మెడికల్ విభాగం నుండి వైష్ణవి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్ విద్యుత్ శాఖ అధికారులు స్వయం సహాయక సంఘాలు సభ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శి హరికృష్ణ గ్రామ రైతులు ప్రజలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు గ్రామసభలో ప్రభుత్వ కార్యక్రమాలు ఎస్ ఐ ఆర్ ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ సంసిద్ధత వర్షాకాల ముందస్తు చర్యలు సీజనల్ వ్యాధుల నివారణ తాగునీటి సరఫరా ఎన్ ఎఫ్ బి ఎస్ పథకం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి ఇంచార్జి వొడితల ప్రణవ్

● హుజురాబాద్.మున్సిపల్ చైర్మన్.సుహాసిని




**జమ్మికుంట జూన్ 10 (ప్రజావాణి)**హుజురాబాద్ పట్టణ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ పట్టణ,మండల వార్డు అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులతో ప్రత్యేక సమావేశాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ ఏర్పాటు చేశారు.పార్టీ బలోపేతం,సంస్థాగత విధానాలపై నాయకులతో చర్చ జరిపారు.భవిష్యత్ కాంగ్రెస్ పార్టీదనీ,దానికి అనుగుణంగా ప్రతి నాయకుడు క్రింది స్థాయిలో కష్టపడాలని సూచించారు.బూత్ స్థాయిలో పై అవగాహన కార్యక్రమాన్ని త్వరలో నిర్వహిస్తున్నామని,వార్డు,గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే బాధ్యత తీసుకోవాలనీ కోరారు.రానున్న రోజుల్లో మరిన్ని నూతన పథకాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,పార్టీ అధికార ప్రతినిధులు,పట్టణ,మండల అధ్యక్షులు,మహిళ అధ్యక్షురాల్లు,అనుబంధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 10**దాతల సహాయ సహకారాలు మరువలేనివని ఛత్రపతి యువసేన కమాన్ పూర్ మండల అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ అన్నారు.చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా వేసవిలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసి పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు.దీనికిగాను చాలామంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు మరియు అంబలిని అందజేయడం జరిగిందని స్పష్టం చేశారు.అలాగే ప్రజలు ఆశీర్వదిస్తే మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని శేఖర్ తెలిపారు.చివరి రోజున లాట్కారి సాన్వి పుట్టినరోజు సందర్భంగా లాట్కారి గణేష్ అంబలి అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ అంబలి కేంద్రంతో ఎందరికో ఇవే సాయిలు ఉపశమనం కలిగిందని మల్యాల శేఖర్ పేర్కొన్నారు.అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన వారి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జంగేపల్లి శ్రీనివాస్,నాయకులు గడప కృష్ణమూర్తి,గాండ్ల మోహన్, వెంగలి రాజయ్య,కోలేటి శివ, నగునూరి నరసయ్య,శివ శంకరయ్య,బెంగాలి రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం పాలుపంచుకుందాం.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 10.:**గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరం పాలుపంచుకుందామని గ్రామ సర్పంచ్ బొంగుని సదయ్య గౌడ్ అన్నారు.బుధవారం కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామ పంచాయితి ఆవరణలో గ్రామసభ నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ,అదేవిధంగా గ్రామ సభలో పాల్గొన్న మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారుల దృష్టికి గ్రామ సమస్యలను తీసుకొని పోయి పరిష్కరించవలసిందిగా తెలపడం జరిగింది. అదేవిధంగా మండలస్థాయి అధికారులు గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది, సానుకూలంగా స్పందించిన అధికారులకు సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్యతో పాటు ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# మృతుని కుటుంబానికి సహాయం అందజేత



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 10.**మృతుని కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ద్వారా బియ్యం నిత్యావసర సరుకులు బుధవారం అందజేశారు.కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామపంచాయితీ పరిధిలోని పేద కుటుంబానికి చెందిన బూర్ల రాజయ్య తమ్ముడు, బూర్ల లింగయ్య,వయసు 36 అనారోగ్యంతో మరణించిన వార్త మాడిశెట్టి స్వామి ద్వారా సమాచారం అందుకున్న మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి,తన ఫౌండేషన్ సభ్యులను పంపి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు,25 కిలోల బియ్యం సిద్దిపల్లె గ్రామ సర్పంచ్ భర్త బంగారు మహేష్ చేతుల మీదుగా అందజేశారు.ఈకార్యక్రమంలో బంగారు మహేష్, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్,స్వామిలతో పాటు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగబాలు జన్మదిన వేడుకలు...

● యాదగిరిగుట్టలో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 10:**ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు తెలంగాణ సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం రోజు యాదగిరి గుట్టలో మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు పాపట్ల నరహరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి , రఘు నాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ , మండల యువజన నాయకులు గుణ గంటి సైదులు , సారాశి రాజేష్ , కొన్యాల నరసింహ రెడ్డి , అంకం నరసింహ , గంజి పాండు , సిద్దులు కటకం పృధ్విరాజ్ , వెంకటేష్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

● సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా -- డీఆర్వోకు వినతిపత్రం

● ప్రజలపై కేంద్ర ప్రభుత్వ భారాన్ని తగ్గించాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 10:**కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)కి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల కారణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకపోవడం ప్రజలకు అన్యాయం చేయడమేనని అన్నారు.వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. పెరిగిన ఇంధన ధరల ప్రభావం రవాణా రంగంపై పడటంతో అన్ని నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం భారంగా మారిందన్నారు.ే ంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నా అనంతరం డీఆర్వోకు వినతిపత్రం అందజేసి తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్ట మధు వ్యాఖ్యలపై మండిపడ్డ మంథని కాంగ్రెస్ శ్రేణులు

● ఖబర్దార్ పుట్ట మధు అంటూ తీవ్ర హెచ్చరిక.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 10**రామగిరి మండలం శ్రీపాద ఐ ఎన్ టి యు సి భవనంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అనుచిత వ్యాఖ్యలపై మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం సెంటినరి కాలనీ టౌన్‌లోని శ్రీపాద ఐఎన్టియుసి భవనంలో రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు..మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి దేశ,విదేశాల్లో కీర్తి తెచ్చేలా పని చేస్తుంటే, ఆయన చేస్తున్న పనిని జీర్ణించుకోలేక పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ శ్రేణులను కలచివేశాయని తిరుపతి యాదవ్ అన్నారు.ఖబర్దార్ పుట్ట మధు అని పలుమార్లు హెచ్చరించినా పద్ధతి మార్చుకోవడం లేదని,అరే, ఒరే,వాడు, వీడు,అంటూ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు దేశ నాయకుడు రాహుల్ గాంధీని కూడా సంబోధించడం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పుట్ట మధు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన కుటుంబంపై వచ్చిన అవినీతి, హత్యల ఆరోపణలు,ఇసుక మాఫియా,మట్టి మాఫియా వ్యవహారాలు మంథని ప్రజలకు తెలుసని,ఆయన మేనల్లుడే రిమాండ్‌లో పడ్డారని గుర్తు చేశారు. ముత్తారం మండల కేసులో చట్టం తన పని తాను చేసుకుంటుంటే,దానిని మంత్రి శ్రీధర్ బాబుకు అంటగట్టి రాజకీయ లబ్ధి పొందాలని పుట్ట మధు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని,వచ్చే ఎన్నికల్లో గతం కంటే రెండింతల మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఇంకోసారి శ్రీధర్ బాబు జోలికి గానీ,శ్రీను బాబు జోలికి గానీ వస్తే ఖబర్దార్. మా కార్యకర్తల ఓపిక నశిస్తే నీ పుట్ట పగలడం ఖాయం. కాంగ్రెస్ శ్రేణులు చీమల దండులా వస్తాయి అని పుట్ట మధుకు ఆయన గట్టి హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్, సెంటినరి కాలనీ టౌన్ అధ్యక్షుడు పెద్ది సమ్మయ్య, మాజీ జడ్పీటీసీలు ఎల్లే రామ్మూర్తి,మైదం వరప్రసాద్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య,సుందిల్ల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన చైర్మన్ కోర్ కొప్పుల సత్యనారాయణ గౌడ్, సర్పంచ్‌లు ముస్కుల నరేందర్ రెడ్డి,వనం రామచంద్రావు,పుల్లల భాగ్యలక్ష్మి, ఇల్లందుల సంజీవ్, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన,మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ బారిన పడకుండా యువతను కాపాడటం అందరి బాధ్యత: డీసీపీ బి. రామ్ రెడ్డి

● హెల్మెట్, సీట్‌బెల్ట్‌తోనే సురక్షిత ప్రయాణం -- గ్రామసభలో అవగాహన కార్యక్రమం




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 10:**ప్రస్తుత కాలంలో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్, పెద్దపల్లి జోన్ పరిధిలోని హనుమంతునిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ శాఖ చేపడుతున్న "అరైవ్-అరైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతా నియమాలు, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ధరించడం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.డీసీపీ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం కలిగిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు.డ్రగ్స్‌కు అలవాటు పడిన పిల్లల్లో ప్రవర్తనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని, ఇంట్లో వస్తువులు ధ్వంసం చేయడం, తల్లిదండ్రులను బెదిరించడం, అనవసర డిమాండ్లు చేయడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలని సూచించారు. అలాంటి సందర్భాల్లో భయపడకుండా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, పోలీసులు కౌన్సెలింగ్‌తో పాటు వైద్య నిపుణుల సహకారంతో పిల్లలను సరైన మార్గంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి విస్తృత చర్యలు చేపడుతోందని చెప్పారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని డీసీపీ పేర్కొన్నారు.అదేవిధంగా, ప్రాణాల కంటే వేగం ముఖ్యమేమీ కాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్వేత, ఆరోగ్య, వ్యవసాయ, విద్య, నీటిపారుదల, విద్యుత్ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనబిప్రగతి ప్రణాళికలో భాగంగా జెర్రిపోతులగూడెం గ్రామసభ సదస్సులో రోడ్డు భద్రత #అరైవ్_అలైవ్ కార్యక్రమం




**చిలుకూరు జూన్ 10(ప్రజావాణి):**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా చిలుకూరు మండలం జెర్రిపోతుల గూడెం గ్రామసభ సదస్సులో రోడ్డు భద్రత అరైవ్‌బిఅలైవ్ కార్యక్రమం నందు నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రోడ్డు భద్రతా నియమాలు, ప్రయాణ సమయంలో వాహనదారులు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం, సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళుతున్నామని ఆధునిక పోలీసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పౌరులు సత్ప్రవర్తనతో చట్ట పరిధిలో నడుచుకోవాలని సూచించారు. తగాదాలు,గొడవలు పెట్టుకుంటే కేసుల పాలవుతారని ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు..సమస్యలు ఉంటే సమరస్యంగా పరిష్కరించుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. మహిళల భద్రతలో పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యమున పనిచేస్తుందని అన్నారు, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల గురవ్వకుండా సురక్షితంగా గమ్యం చేరాలని అన్నారు.చిలుకూరు ఎస్ఐ హనుమా నాయక్ మాట్లాడుతూ మన సమాజంలో యువతను గంజాయి లాంటి మాదకద్రవ్యాలు పట్టిపీడిస్తుందని దీనిని క్షేత్రస్థాయిలో నిర్మూలించాల్సిన బాధ్యత అందరికీ ఉన్నదని, గంజాయికి సంబంధించిన సమాచారాన్ని పోలీసువారికి ఇవ్వాలని సూచించారు. ఫోన్లకు సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, బ్లూ లింకులు అనుసరించి బహుమతులు ఉన్నాయంటే అత్యాశ పోయి వ్యక్తిగత వివరాలు అపరిచితులకు ఇచ్చి ఆర్థికంగా నష్టపోవద్దని సైబర్ మోసాలకు గురికావద్దు అని తెలిపారు. ప్రజలు సమస్యలపై ఫిర్యాదును డయల్ 100 కు సమాచారం ఇచ్చిన వెంటనే ఫిర్యాదుదారుల వద్దకే వచ్చి ఇంటి నుండే కేసులు నమోదు చేసి కేసు పత్రాలను ఫిర్యాదుదారులకు బాధితులకు అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూగులోతు.లలిత, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

- అమర్యాదకర వ్యాఖ్యలను కాంగ్రెస్ శ్రేణులు సహించవు :
- చౌదరి గౌడ్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 10:**రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుపై వ్యక్తిగతంగా, అమర్యాదకరంగా వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు సహించబోరని టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ కమ్మగోని చౌదరి గౌడ్ హెచ్చరించారు.బుధవారం పెద్దపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన నాయకులు తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు నిరాధార ఆరోపణలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించలేక వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన రాజకీయ విధానం కాదన్నారు.మంత్రి శ్రీధర్ బాబు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళు తున్నారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం రాజకీయ బలహీనతకు సంకేతమని అన్నారు. ప్రజల మద్దతు కోల్పోయిన కొందరు నాయకులు ఆరోపణలు, విమర్శల ద్వారానే వార్తల్లో నిలవాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు.
గత ఎన్నికల్లో ప్రజలు పలుమార్లు తిరస్కరించినప్పటికీ కొందరు నాయకులు తమ ధోరణిని మార్చుకోకుండా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చలు జరపాల్సిన సమయంలో వ్యక్తిగత దూషణలకు పాల్పడటం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఇకపై మంత్రి శ్రీధర్ బాబుపై వ్యక్తిగతంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్య పద్ధతుల్లో గట్టిగా ప్రతిస్పందిస్తాయని హెచ్చరించారు. ప్రజల మధ్యనే రాజకీయంగా సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు.ప్రజల విశ్వాసాన్ని పొందాలంటే ఆరోపణలు కాకుండా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని చౌదరి గౌడ్ సూచించారు.

# దుబ్బాక పట్టణాభివృద్ధిపై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమీక్ష సమావేశం

- దుబ్బాక అభివృద్ధి లక్ష్యంగా:దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- ప్లాస్టిక్ రహిత దుబ్బాక' లక్ష్యంగా ముందుకు సాగాలని అధికారులకు ఆదేశం!








**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం :**దుబ్బాక మున్సిపల్ కార్యాలయం లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారి అధ్యక్షతన పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే గారు సమీక్షించారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన కొత్త ప్రతిపాదనలు, నిధుల వినియోగం, మౌలిక వసతుల కల్పనపై కూడా సమీక్ష నిర్వహించారు.పట్టణ పరిధిలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులపై కూడా ఎమ్మెల్యే గారు సమీక్ష నిర్వహించారు.చెరువులను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించే విధంగా సుందరీకరణ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే వర్షాకాలంలో నీటి నిల్వలు సక్రమంగా ఉండేలా చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపల్ కార్యాలయాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ప్రజలకు అనుకూలంగా నిర్వహించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాల ని అధికారులకు సూచించారు.దుబ్బాక నియోజకవర్గం పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించి, ప్లాస్టిక్ రహిత దుబ్బాక లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే గారు అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, పరిశుభ్రమైన మరియు హరిత దుబ్బాక నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే ఇళ్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీల శుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పురోగతిని సమీక్షించి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల సమస్యలను వార్డుల వారీగా సమీక్షించిన ఎమ్మెల్యే గారు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ పరిష్కార చర్యలు చేపట్టి దుబ్బాక పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# దుబ్బాక ప్రజలకు శుభవార్త -- కోర్టు తరలింపుపై స్థల పరిశీలన చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక పట్టణ ప్రజలకు శు భవార్త. దుబ్బాక కోర్టు భవనాన్ని పాత ప్రభుత్వ ఆసుపత్రి స్థలంలో ఏర్పాటు చేయడం అనుకూలంగా ఉందని భావిస్తూ, ఆ విషయాన్ని రాష్ట్ర మంత్రిగారి దృష్టికి తీసుకెళ్తానని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన పాత ప్రభుత్వ ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి గారు దూరదృష్టితో దుబ్బాకకు కోర్టును తీసుకువచ్చారని, అయితే గత ప్రభుత్వ పాలకులు కోర్టు అభివృద్ధి మరియు శాశ్వత భవన ఏర్పాటుపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు.దుబ్బాక కోర్టును ఎట్టి పరిస్థితుల్లోనూ కోల్పోయే ప్రసక్తే లేదని, ప్రజలకు అందుబాటులో ఉండేలా పాత ప్రభుత్వ ఆసుపత్రి స్థలంలో కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కోర్టు సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడానికి అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, 14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్, అనంతల శ్రీనివాస్,ఐరేని సాయితేజ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మట్ట కిషన్ రెడ్డి, కడుదురి నరేందర్ రెడ్డి, పోతారం గ్రామ మాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి,మచ్చ శ్రీనివాస్, ఉషయ్య గారి రాజిరెడ్డి, కీసర శ్రీనివాస్, వెంకట చారి, పిట్ల స్వామి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మా రెడ్డి, సద్ది రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు..

# ముదిదగొండ, మండలం యడవల్లి గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా గుండు ప్రభాకర్ ఎన్నిక...





**మన ప్రజావాణి మధిర ఆర్ సి జూన్ 10**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వ సూచనలతో ముదిగొండమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపూడి బుచ్చిరామయ్య అధ్యక్షతన నిర్వహించిన ముదిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతగానీ నాగరాజు అధ్యక్షతన సమావేశంలో ముదిగొండ మండల యడవల్లి గ్రామశాఖ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా గుండు ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మొండి తోక విజయ్ ను ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ, సామాజిక న్యాయం, లౌకికవాదం, పేదలు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. యువతను పార్టీ వైపు ఆకర్షిస్తూ గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడడం యూత్ అధ్యక్షుడి ప్రధాన బాధ్యతలని పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడు గుండు ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ యువతను సంఘటితం చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. యడవల్లి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఎస్ సి ఎల్ అధ్యక్షుడు చెరుకుపల్లి రాంబాబు జోన్ ఇంచార్జ్ ధర్మానాయక్ యడవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని కాశయ్య నాయిని వీరనారాయణ ఎరకల శివ కందిమల్ల రామయ్య మాజీ యూత్ అధ్యక్షులు దొంతగాని రాంబాబు యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొని గుండు ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు.

# మంథని మున్సిపాలిటీలో 4 - 5 వార్డుల వార్డుల గ్రామ సభ నిర్వహణ

- ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ





**మంథని నియోజక వర్గం, జూన్ 10, ప్రజావాణి:**బుధవారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని 4 – 5వ వార్డుల వార్డు సభను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (కూచిరాజ్ పల్లి) ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త, ప్రత్యేక జాగ్రత్త చెత్తలను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందజేయాలని అవగాహన కల్పించారు.అలాగే ఇంకుడు గుంతల నిర్మాణం, భవిష్యత్తు తరాలకు సురక్షితమైన పర్యావరణం కోసం మొక్కల పెంపకం, త్రాగునీటి సంరక్షణ,రోడ్లు, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై వివరించారు.అనంతరం వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని,వారి నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మద్దికట్ల స్రవంతి, ముస్కుల సహేందర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్ , తహసీల్దార్ అరిఫోద్దిన్, ఎంఎల్‌హెచ్‌పి నీలిమ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మోడీ 12 (సం) రాలు పదవి కాలం పూర్తయిన సందర్భంగా యాదాద్రిలో పూజలు...

- ప్రధాని నరేంద్ర మోడీ 100 ఏండ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి.
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 10:**భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా యాదాద్రి కొండపైకి బస్ లో వెళ్లి స్వామి వారి దేవాలయం లో ప్రధాని నరేంద్ర మోడీ 100 ఏండ్లు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో అర్చన , ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు , వేముల అశోక్ మాట్లాడుతూ ప్రజా స్వామ్య దేశం ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికై 12 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పూజలు చేసి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికలలో తెలంగాన్ లో కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభరి వర్ధన్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , గూడూరు నారాయణ రెడ్డి , ఏలే చంద్ర శేఖర్ , కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి , పట్టణ , జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి యాదిరెడ్డి , పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ , రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు , కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుబ్బాక పట్టణంలో రజినీకాంత్ రెడ్డి స్కూల్ వసతి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు..






**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక పట్టణ పరిధిలోని రజినీకాంత్ రెడ్డి స్కూల్‌లో నూతనంగా నిర్మించిన వసతి భవనాన్ని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే,విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన వసతి సౌకర్యాలు కల్పించడం ఎంతో ముఖ్యమని అన్నారు.

# సి.సి.రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్...





**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి జూన్ 10:** ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ సారధి నగర్ లో సి.సి రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం అభివృద్దే లక్ష్యంగా తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తు, ఖమ్మం నియోజ కవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువేళ్తున్నారని అన్నారు.నగర సుందరీకరణ,మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.

# నూతన తాహసిల్దార్ బి .శ్రీదేవి ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎన్జీవోల సంఘం నేత బోలెను గోపాల్



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లాలో పలాస నియాజక వర్గము లోని పలాస తాహిసిల్దార్ శ్రీమతి బి. శ్రీదేవిను ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు బోనేల గోపాల్ . మర్యాద పూర్వకంగా క లి సా ం ు . . ఈ సందర్భంగా పూల మొక్కను ఆ దించారు. ఈ క్రమంలో సెక్రెటరీ బి ఉపేంద్రరావు ఇరిగేషన్ అధికారి పొట్నూరు శ్రీనివాసరావు పంచాయతీ అధికారి లావణ్య కుమార్ సబ్ ట్రెజరీ అధికారి ప్రజ్ఞన రాజు, ట్రెజరీ అకౌంటెంట్ వాయాలపల్లి త్రివేణి గ్రీన్ ఆర్మీ సభ్యులు నక్క అనిల్ కుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించడం జరిగింది.

గురువారం ,
జూన్ 11, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# జగిత్యాలలో ఉప సర్పంచుల ఫోరం జిల్లా స్థాయి సమావేశం

- తాత్కాలిక కమిటీ ఎన్నిక
- ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా మేరుగు జానీ నియామకం





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూన్ 10(ప్రజావాణి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఏబీ కన్వెన్షన్ హాల్‌లో ఉప సర్పంచుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ ఉప సర్పంచ్ మేరుగు జంపన్న (జానీ) ను ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని అన్ని మండలాల ఉప సర్పంచుల ప్రాతినిధ్యం ఉండేలా, ఏకగ్రీవంగా తాత్కాలిక జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ముత్యాల స్వామి (మల్లన్నపేట) -- జిల్లా కన్వీనర్, గురిజాల బుచ్చిరెడ్డి (గొల్లపెల్లి) -- కో-కన్వీనర్, జంగ్ లావణ్య శ్రీనివాస్ (బుగ్గారం) -- కన్వీనర్,గుర్రపు తిరుపతి (గంగాపూర్) -- కన్వీనర్, సింహరాజు క్రాంతి (కొత్తపేట) -- కన్వీనర్, కందరి ముత్యపురెడ్డి (ముత్యంపేట) -- కన్వీనర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు కటుకం స్వప్న, రాష్ట్ర నాయకులు ఎండీ రఫీతో పాటు జిల్లాలోని పలువురు ఉప సర్పంచులు పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కార్తీక్ మాట్లాడుతూ.... ఉప సర్పంచుల హక్కుల కోసం పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉప సర్పంచుల చెక్ పవర్ తొలగింపుపై వస్తున్న వదంతులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఒకవేళ ప్రభుత్వం అటువంటి నిర్ణయం తీసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఉప సర్పంచులకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సర్పంచులతో పాటు సమాన గౌరవం ఉప సర్పంచులకు కల్పించాలని, గ్రామాల్లో ఏర్పాటు చేసే శిలాఫలకాలపై తప్పనిసరిగా ఉప సర్పంచుల పేర్లు ముద్రించాలని కోరారు. అనంతరం ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర నూతన కార్యదర్శిగా నియామకమైన రాజారాంపల్లి గ్రామ ఉప సర్పంచ్ జంపన్న (జానీ) ను శాలువాతో సత్కరిస్తూ పలువురు ఉపసర్పంచ్లు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' ప్రత్యేక గ్రామసభ



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూన్ 10 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజరాంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుదవారం రోజున 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సంఘ రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఈ సభలో పలు కీలక అంశాలపై చర్చించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో భద్రతా చర్యలు, గ్రామంలో ఘన వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణపై అవగాహన, ప్రజలకు సురక్షిత త్రాగునీటిని అందించడం, జల సంరక్షణ ('జల సంరక్షణ - మన సంరక్షణ')పై తీసుకోవాల్సిన చర్యలు. 'వన మహోత్సవం'లో భాగంగా మొక్కల పెంపకం, హరితహారంపై ప్రత్యేక దృష్టి, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, గ్రామస్తుల వ్యక్తిగత సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల ఎంపీడీవో డి కృపాకర్, తహసిల్దార్ అనిల్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ సాయి, ఏఈఓ లావణ్య, విద్యుత్ శాఖ ఏఈ సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూన్10:** పరిగి మండలం జాఫర్‌పల్లి ఎకో అర్బన్ పార్కులో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలను నాటారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రజా సమస్యలపై చర్చ



**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి ప్రతినిధి జూన్ :10** సదాశివపేట పట్టణంలోని 19వ వార్డులో బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ మనుపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్‌పర్సన్ రేణుక, మున్సిపల్ కమిషనర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా 19వ వార్డు కౌన్సిలర్ పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్ మ్యాపింగ్‌ను ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది.వార్డులో నెలకొన్న సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లూరి నాగరాజు గౌడ్, ఆకుల శోభా ఆర్పీలు, ఓబీలు, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాబోయే వర్షాకాలానికి ముందస్తు చర్యలు చేపట్టాలి...

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 10** రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి రానున్న వర్షాకాలంలో తీసు కోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు వర్షాకాలం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు,లోతట్టు ప్రాంతాల్లో ముంపు పరిస్థితులు, చెరువులు ,కాలువల పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు సరదాగా చెరువులు , కాలువల వద్దకు ఈతకు వెళ్లకుండా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని , అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తాగునీటి సరఫరా , విద్యుత్ అంతరాయాల నివారణ , పారిశుద్ధ్య నిర్వహణ , వైద్య సేవలు , రహదారుల మరమ్మతులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆసుపత్రి , ప్రభుత్వ కార్యాలయాలు , జనాభా సమీకరణ ప్రదేశాలలో తరచూ శానిటేషన్ నిర్వహించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల లో నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వెయ్యాలని , డ్రైనేజ్ లు పొంగకుండా చర్యలు తీసుకోవాలని , మిషన్ భగీరథ , తదితర ట్యాంకులను తరచూ శుభ్ర పరచాలన్నారు. జూన్ 15 నుండి పాఠశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాల ఆవరణ , పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా రెండు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులనుఆదేశించారు. పాఠశాలలోని వాటర్ ట్యాంకులు , మరుగుదొడ్లు , క్లాస్ రూములు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులకు ఒక ఆహ్లాద కరమైన వాతావరణం పాఠశాలలో ఉండే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న ఇన్వార్డ్ , అవుట్ వార్డు సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ప్రతి శాఖలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ నుండి వచ్చే ఫైళ్లను లేదా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్‌కు పంపించే అన్ని ఫైళ్లను తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ ద్వారానే పంపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పష్టం చేశారు. నిర్దేశించిన విధానాన్ని పాటించకుండా నేరుగా ఫైళ్లు పంపడం లేదా కలెక్టర్ కార్యాలయానికి పంపకుండా వ్యవహ రించడం తీవ్రంగా పరిగ ణించబడుతుందని అన్నారు. ఇటువంటివి మరోసారి పునరావృతమైతే సంబంధిత శాఖ హెచ్ఓడీ తో పాటు బాధ్యులైన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన పరిపాలనా విధానాలను అన్ని శాఖల అధికారులు కచ్చితంగా పాటించాలని , ఫైళ్ల నిర్వహణలో సమన్వయం , పారదర్శకత ,జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈ విషయాన్ని గమనించి ఇకపై నిబంధనల మేరకు వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణ , సంబంధిత శాఖల జిల్లా అధికారులు , ఇన్వార్డ్ , అవుట్ వార్డు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాల రవాణా విక్రయం వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టాలి...

- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 10** మాదకద్రవ్యాల రవాణా , విక్రయం , వినియోగం పై పటిష్టమైన నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధ వారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో "నార్కోటిక్స్ కోఆర్డినేషన్" సమావేశంలో జిల్లా కలెక్టర్ , ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , అడిషనల్ ఎస్పి లక్ష్మీనారాయణ లతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం , అక్రమ రవాణాను పూర్తిగా అరి కట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వ హించాలని , కౌన్సెలింగ్ లు ఇవ్వాలని సూచించారు. విద్యా సంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అను మానాస్పద కార్య కలాపాల పై వెంటనే చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. విద్యార్థులను దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉంచేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని తెలిపారు. గ్రామ మరియు వార్డు స్థాయిలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ కమిటీలు సమర్థ వంతంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని , వాటి కార్యకలాపాలను క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. అదే విధంగా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ డ్రగ్స్ సరఫరా ,నిల్వ , వినియోగం పై కఠిన తనిఖీలు నిర్వహించి , నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసు కోవాలని సూచించారు. జిల్లాలో అన్ని సంబంధిత శాఖలు పరస్పర సహకారం తో పనిచేసి డ్రగ్స్ సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటు పడకుండా చూడాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంపు ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని తగ్గించ వచ్చని , ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవ హరించాలని కోరారు. బారిన పడకుండా విద్యార్థులకు కౌన్సిలింగులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గోలన్ కొండ గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 10** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో బుధవారం రోజు సుడిగాలి పర్యటన నిర్వహించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ఆర్‌బీఎస్‌కే కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. పిల్లలకు ఏయే పరీక్షలు నిర్వ హిస్తున్నారు. పరీక్షల అనంతరం అవసరమైన చికిత్సలు ఎలా అందిస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న పిల్లలు ఉన్నవాటి తల్లిదండ్రులు , వారు పిల్లల ఎదుగుదలను పర్య వేక్షించడానికి ప్రతి నెలా తప్పనిసరిగా వారి ఎత్తు , బరువు పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. తదనుగుణంగా పిల్లల ఎదుగుదల స్థితి స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు. అలాగే చిన్నారుల తల్లులు కూడా క్రమం తప్పకుండా హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లల ఎదుగుదల , ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం నిర్మాణ దశలో నిలిచి పోయిన నూతన అంగన్వాడీ భవనాన్ని పరిశీలించారు. ఇంకా పూర్తి కావాల్సిన పనులను సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకోని భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం గ్రామంలోని ప్రాథమిక , జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో నిర్మాణం పూర్తయి ప్రారంభించని డైనింగ్ హాల్ ను , నూతన తరగతి గదులను పరిశీలించి ప్రారంభించక పోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకొని పెండింగ్ లో ఇంకనూ ఏమైనా పనులు ఉంటే త్వరతగతిన పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు చేపడుతామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. గ్రామంలో బడి బాట కార్యక్రమం చేపట్టారా అని అడిగి తెలుసుకొని, ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదు పాయాలను,బోధన,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణత శాతం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలన్నారు.అనంతరం గ్రామంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి మొత్తం ఎంత మంది సిబ్బంది ఉన్నారు ,అందులో ఎంత మంది ఆశాలు ఉన్నారని అడిగి తెలుసు కున్నారు.ప్రతి రోజు ఓ.పి కు ఎంత మంది వస్తున్నారని రిజిస్టర్ ను పరిశీలించారు. సబ్ సెంటర్ లో ఏ సమస్యల టెస్టులు చేస్తుంటారని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎన్.సి.డి ఎంత అని అడిగి తెలుసుకొని క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలని ట్రాక్ చేస్తున్నారా , ప్రతి నెల చెకప్ వైద్య పరీక్షలకు వస్తున్నారా లేదా అని, ప్రభుత్వ ఆసుపత్రి లలో డెలివరీ ఎన్ని జరుగు తున్నాయి అందులో నార్మల్ డెలివరీలు ఎన్ని జరుగుతున్నాయని అడిగి తెలుసుకుని నార్మల్ డెలివరీల సంఖ్య పెంచాలన్నారు. ఆశాలు , ఆయాలు తరచూ గర్భిణీ స్త్రీలతో ఎప్పటికప్పుడు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్ , సంబంధిత అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 10 (ప్రజావాణి)** లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (03.06.2026) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.ఈ ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# రోడ్డు భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలి...

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 10**రోడ్డు భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి. బుధ వారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ , ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ , ఇతర డీఎస్పీలు , జిల్లాస్థాయి అధికారులు , జాతీయ రహదారుల అధికారులు , ఇంజనీ , రవాణా అధికారులు ఈ సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత రోడ్డు భద్రతా సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గత సమావేశంలో సూచించిన చర్యలపై పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు , హెచ్చరిక బోర్డుల ఏర్పాటు , స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం , రహదారి మరమ్మతులు , ట్రాఫిక్ నియంత్రణ చర్యలు , వినియోగం పై అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా నేషనల్ హైవేల పైన అతి వేగంగా వెళ్లడంతో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని,తదను గుణంగా వేగ పరిమితిని కచ్చితంగా అమలు చేయాలన్నారు. రోడ్డు భద్రత విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల సంఖ్యను తగ్గించే దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు.ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న స్థలాలను గుర్తించి వాటిని పరిష్కరించేలా తగిత చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పోలీస్ , రవాణా , రోడ్లు భవనాల శాఖ , పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశ్ ముఖ్ గ్రామంలో రోడ్డు భద్రత గ్రామసభ...

- ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ప్రతిజ్ఞ చేయించిన పోలీసులు.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 10**యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్‌ముఖ్ గ్రామంలో రోడ్డు భద్రత గ్రామసభ నిర్వహణయాదాద్రి భువనగిరి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా పోలీసు అధికారి అక్షాంక్ష్ యాదవ్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో దేశ్ ముఖ్ గ్రామంలో రోడ్డు భద్రత గ్రామసభ ఘనంగా నిర్వహించబడింది. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం , రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడం , ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాయుతమైన ప్రవర్తనను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించ బడింది. కార్యక్రమానికి టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిస్త్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్ట పోతున్నాయని , ప్రజల్లో అవగాహన పెరగడం ద్వారా చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నియమాలను తప్పని సరిగా పాటించాలని , రోడ్లపై బాధ్యతతో వ్యవ హరించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. హెల్మెట్ , సీటుబెల్ట్ వినియోగం , వేగ పరిమితుల పాటింపు , మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాల పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఐపీఎస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు కేవలం ప్రాణ నష్టానికే కాకుండా కుటుంబాలకు , సమాజానికి తీవ్ర విషాదాన్ని మిగులు స్తాయని తెలిపారు. ప్రమాదాల నివారణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పేర్కొంటూ , ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే అతివేగం , నిర్లక్ష్య డ్రైవింగ్ , మొబైల్ ఫోన్ వినియోగం , మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని వివరించారు.గ్రామసభలో పోలీసు అధికారులు రోడ్డు ప్రమాదాలకు దారితీసే అంశాలు , ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత , పాదచారుల భద్రత , వాహనాల నిర్వహణ , రోడ్డు సూచికల పాటింపు వంటి విషయాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖ ప్రజల భద్రతే లక్ష్యంగా రోడ్డు భద్రతపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని , ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహక రించాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ లక్ష్మీనారాయణ , వినోద్ , డీఎస్పీలు, సీఐలు , ఎస్ఐలు , ఇతర పోలీసు అధికారులు , సిబ్బంది , ప్రజాప్రతినిధులు , గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు , యువత , విద్యార్థులు , గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ జన నాయకుడు దేశిని కోటి జన్మదిన వేడుకలు

- దేవస్థానం డైరెక్టర్ మర్రి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో
- శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం







**జమ్మికుంట జూన్ 10 (ప్రజావాణి)**ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్ మర్రి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మర్రి రామ్ రెడ్డి మాట్లాడుతూ దేశిని కోటన్న జమ్మికుంట మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ గా ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు స్వీకరించి కాంగ్రెస్ పార్టీ కోసం అనునిత్యం పోరాడుతూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ఉండే వ్యక్తి అలాంటి వ్యక్తి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు రావాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# వేరే రాష్ట్రాల నుంచి ఉద్ధానంలో బతుకుతు కుతున్న వారి జాబితా సేకరణ కోసము రెవిన్యూ శాఖ ఆదేశాలు ఇచ్చారు

- కొత్త ఓటర్లు, జనాభా లెక్కలు సేకరణకు ఇతర రాష్ట్రాలకు చెందిన వారి వివరాలు ఇవ్వాలి ..
- జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండకర్ ఆదేశాలు జారీ చేశారు
- ఆయా గ్రామాలకు చెందిన సచివాలయం ఆఫీసులకు ఆదేశాలు వచ్చాయి.






**పలాస ప్రజావాణి ప్రతినిధి** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు దేశములో అన్ని రాష్ట్రాల్లో జనాభా లెక్కలు సేకరణకు తో పాటు ఓటర్లు నమోదు కార్యక్రమం జరుగుతుంది.ఇందులో భాగంగా ఉద్దానం లో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉద్దానము లో ఎవరైనా జీవిస్తుంటే వివరాలు ఇవ్వాలని ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు ఉద్దానము గ్రామములో జీవిస్తున్నా ఇతర రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర రాష్ట్రంలో నుంచి ఉద్దాన ప్రాంత గ్రామాల్లో జీవనము సాగిస్తుంటే వారి కుటుంబాలకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు ఇక్కడ అధికారులు వివరాలు తెలుసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ మేరకు అన్ని సచివాలయాలకు ఆదేశా లు వచ్చాయి.

# కుటుంబ సమేతంగా శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 10:**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మల్లికార్జున భ్రమరాంబిక స్వామి దేవస్థానంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య బుధవారం రోజున కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు , అర్చకులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు , అర్చనలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ సుఖ శాంతులతో , ఆయు రారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి , రైతుల సంక్షేమం , యువతకు ఉపాధి అవకాశాలు మరింత పెరగాలని స్వామి వారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ శ్రీశైలం క్షేత్రం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైనదని , జ్యోతిర్లింగ క్షేత్రంగా దేశ వ్యాప్తంగా భక్తుల విశ్వాసాన్ని పొందిందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని , స్వామివారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించారు. దర్శన అనంతరం దేవస్థాన వేద పండితులు విప్ ఐలయ్యకు వేదాశీర్వచనం అందించి , స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు , అనుచరులు భక్తులు పాల్గొన్నారు.

# ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన టీజీఐఐసీ (TGIIC) ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్

- ముఖ్య అతిథిగా హాజరై స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, హాజరైన ఎం.డి శశాంక









**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి ప్రతినిధి జూన్ :10:**తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (TGIIC) ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలు (Sports Meet 2026) హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా సంబరాలకు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, నిరంతరం విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులకు ఈ క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని చెప్పారు. క్రీడల ప్రధాన ఉద్దేశం కేవలం గెలవడం మాత్రమే కాదని, అందరూ కలిసికట్టుగా పాల్గొనడమే అసలైన విజయమని ఆమె పేర్కొన్నారు.ఉద్యోగుల మధ్య ఐక్యత పెంచడానికి, స్నేహభావం చాటడానికిఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందించడానికి ఈ పోటీలు తోడ్పడతాయని వివరించారు.క్రీడాకారులందరూ జట్టు స్ఫూర్తితో ఆడాలని సూచించారు.ఈ క్రీడా వేడుకల్లో భాగంగా సంస్థకు చెందిన పురుష, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం తో స్టేడియం లో సందడి వాతావరణం నెలకొంది. రెండు రోజుల పాటు సాగే ఈ మీట్‌లో అథ్లెటిక్స్, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్ మరియు లెమన్ స్పూన్ , స్విమ్మింగ్ వంటి పలు రకాల పోటీలలో పాటు చెస్ , క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్ నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారుద

## ఈరోజు మన రాజంపేట 15వ వార్డు కౌన్సిలర్ ధన్నారం సుస్మిత ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో వార్డు సభ ఏర్పాటు చేయడం జరిగింది









**మన సమగ్ర ప్రజావాణి ప్రతినిధి జూన్ :10:**ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టౌన్ సిఐ నాయుడు సార్ ఏఎస్ఐ ఎల్ఐ గారు వాడా ఆఫీసర్ స్రవంతి మేడం ఆత్మ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ సీఎం సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి పూజారి ప్రభాకర్, టేకుల భూపాల్ ఆర్టీసీ లక్ష్మయ్య యువజన నాయకులు తోట జగన్ మోహన్ సచిన్ మైనార్టీ నాయకులు మహ్మద్ ఇంతియాజ్ 15వ మూడు సమైక్యల ఆర్పి మేడంలు శ్రీలక్ష్మీ ఉ గంగాదేవి డ్వాక్రా సంఘాల లీడర్స్ మైనార్టీ సోదరులు సోదరీమణులు వాడు ప్రజలు పాల్గొనడం జరిగింది వాట్సాప్ బిల్ అందరూ కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి మంచి మంచి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది రాబోయే వర్షాకాలం ని మరి రాబోయే రోజుల్లో వాడు అభివృద్ధి కై సలాలు ఇవ్వడం జరిగింది వాడు ప్రజలందరూ కూడా ఈ నాలుగు నెలల పాలన ప్రశంసిస్తూ రాబోయే రోజుల్లో మా వెంట నడుస్తామని జరిగింది

# సిపిఐ సీనియర్ నాయకుడు అన్నడి మల్లారెడ్డికి ఘన నివాళి



**బెజ్జంకి,జూన్ 10(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు అన్నడి మల్లారెడ్డి బుధవారం ఉదయం కన్నుమూశారు. ఆయన మరణవార్తతో పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.అన్నడి మల్లారెడ్డి పార్థివ దేహానికి సిపిఐ నాయకులు అరుణ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకుడు మర్రి వెంకటస్వామి, సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ నివాళులు అర్పించి, పార్టీ అభివృద్ధికి మల్లారెడ్డి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేశ్, పోతిరెడ్డి వెంకటరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగెం మధు తదితరులు పాల్గొని మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మల్లారెడ్డి మరణం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని నాయకులు పేర్కొన్నారు.

# మున్సిపాలిటీ పరిధి లోని 15వ వార్డు కేశవపూర్ ప్రజా పాలన కార్యక్రమం

- వార్డ్ కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్







**జమ్మికుంట జూన్ 10 ప్రజావాణి** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి లోని 15వ వార్డు కేశవపూర్ నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా వార్డుసభ నిర్వహించడం జరిగిందిఇందులో భాగంగా వార్డు లోని ప్రజలు వారి యొక్క సమస్యలకి వివిధ పథకాలకు అప్లికేషన్స్ ఇవ్వగా ప్రాధాన్యత ప్రాతిపదికన పరిష్కరిస్తానని హామి ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్.వార్డ్ ఆఫీసర్ అలేఖ్య ఆర్పీ స్వరూప ,అంగన్వాడీ టిచర్ శివభారతి అలాగే ఆశ వర్క్ స్వప్న వార్డ్ ప్రజలు గ్రామస్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

## వర్ని మండలం, జాకోర గ్రామంలో 106 కోట్లతో నిర్మించిన జాకోర మరియు చందూర్ ఎత్తిపోతల పథకాల ప్రారంభోత్సవం







**తేదీ 10 జూన్ 2026 బాన్సువాడ నియోజకవర్గం** వర్ని మండలం, జాకోర గ్రామంలో 106 కోట్లతో నిర్మించిన జాకోర మరియు చందూర్ ఎత్తిపోతల పథకాల ప్రారంభోత్సవం మరియు సుమారు 120 కోట్ల రూపాయలతో నిర్మాణ దశలో ఉన్న రిజర్వాయర్ పనులను పర్యవేక్షించడానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బారీ నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి గారు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ సురేష్ షెట్కర్ గారు, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు గారు, ఇరిగేషన్ & CAD సెక్రటరీ శ్రీ శ్రీధర్ గారు...పాల్గొన్న ఎత్తిపోతల ఛైర్మెన్ శ్రీ పెంటా రెడ్డి గారు, జుచీజ శ్రీనివాస్ గారు, ఇరిగేషన్ జాయింట్ సెక్రటరీ కె శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాటి గారు, కామారెడ్డి జిల్లా ఎస్పీ, నిజామాబాద్ జిల్లా ఇంచార్జి పోలీస్ కమిషనర్ శ్రీ రాజేష్ చంద్ర గారు, జాయింట్ కలెక్టర్ (లోకల్ బాడీ) శ్రీ భుజంగ రావు గారు, నిజామాబాద్ ఇరిగేషన్ CE శ్రీమతి ప్రమీల గారు, కామారెడ్డి ఇరిగేషన్ జజు శ్రీమతి శ్రీదేవి గారు, బోధన్ RDO శ్రీమతి విజయలక్ష్మి గారు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారు, నాయకులు శ్రీ పోచారం సురేందర్ రెడ్డి గారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గ అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, జిల్లా అధికారులు.

## సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారిణి,శ్రీమతి రోహిణి ఆర్యవైశ్య మరియు మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు



**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి ప్రతినిధి జూన్ :10** సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చిన శ్రీమతి రోహిణి గారిని విద్యాశాఖ అధికారిణి, ఆర్యవైశ్య మరియు మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖను మరింత బలోపేతం చేయాలని కొరినమని తెలిపారు. అనంతరం శ్రీమతి రోహిణి, ఐజూూ గారికి శ్రీ తోపాజీ అనంత కిషన్ తెలంగాణ రాష్ట్ర మహాసభ ప్రధాన కార్యదర్శి మరియు వాసవి మాత ఆలయ కమిటీ చైర్మన్, శ్రీ కొంపల్లి విద్యాసాగర్ సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మరియు సంఘం ప్రధాన కార్యదర్శి నామా భాస్కర్ గుప్తా మరియు సంఘం కార్యనిర్వక కార్యదర్శి, జిల్లా పరిశ్రమల శాఖ సూపరిండెంట్ ఇరుకుల ప్రదీప్ గుప్తా గారు పాల్గొని మర్యాద పూర్వక పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు

# తడి,పొడి చెత్తపై అవగాహన అవసరం

- నందిగామ ఇన్చార్జ్ ఎంపీడీవో సిహెచ్ అరుంధతి
- సిడి తాండలో సర్పంచ్ గబ్రు చౌహన్ ఆధ్వర్యంలో తడి,పొడి చెత్త పై అవగాహన



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 10 :**తడి, పొడి చెత్తపై ప్రతి ఒక్కరికి అవగాహన ఎంతో అవసరం అని నందిగామ ఇన్చార్జ్ ఎంపీడీవో సిహెచ్ అరుంధతి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం నందిగామ మండలంలోని సిడి తాండలో సర్పంచ్ గబ్రు చౌహన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తడి,పొడి చెత్త పై అవగాహన సదస్సు కార్యక్రమానికి ఇన్చార్జి ఎంపీడీవో సిహెచ్ అరుంధతి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు అవగాహన కల్పిస్తూ తడిచెత్త,పొడిచెత్తను వేరు వేరు చేసి గ్రామపంచాయతీ వాహనల్లో పంచాయతీ సిబ్బంది ద్వారా తరలించాలన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గబ్రు చౌహన్ మాట్లాడుతూ..ఇంటింటా తడి, పొడి,ప్రమాదకర చెత్త సేకరణపై ప్రజలకు సర్పంచ్ అవగాహన కల్పించారు.చెత్తను వేర్వేరుగా సేకరించడానికి ప్రతి ఇంటికి మూడు డబ్బాల చొప్పున పంపిణీ చేశారు.తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారు చేసి మొక్కలకు ఉపయోగించవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా తిరిగి ఉపయోగించుకోవచ్చని ప్రజలకు సర్పంచ్ గబ్రు చౌహన్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ చక్రధర్ గౌడ్,ఉపసర్పంచ్ రవీందర్ నాయక్,వార్డు సభ్యులు,తాండ వాసులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి: గువ్వల రమేష్ రెడ్డి





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 10** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని చౌడేపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) పిలుపునిచ్చారు. బుధవారం చౌడేపల్లిలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి టీడీపీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని అన్ని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారని పేర్కొన్నారు.మండలంలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై కార్యకర్తలతో చర్చించిన రమేష్ రెడ్డి, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యర్థులను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ విజయానికి గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు నాయుడు, చంద్రమౌళి, విజయ్ భాస్కర్ రెడ్డి, గిరిరాజు, వెంకటరమణ, మునివెంకటప్ప, బోయకొండ సుబ్బు, సుధాకర్ రెడ్డి, మణి సింగ్, అర్జున్ రాయల్, హమీద్ ఖాన్, సుబ్రహ్మణ్యం రాజు, మునిరాజా, కుమార్ రెడ్డి, సోమశేఖర్, రాధాకృష్ణ, ఎస్ఎండీ ఘనీ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చదువుకున్న పాఠశాలను పరిశీలించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

- స్కూల్‌లో మౌలిక వసతుల కల్పన,విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం.
- అద్భుతమైన విద్యా మందిరాన్ని నిర్మించిన కేసీఆర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు.
- స్థానిక ప్రజలు ఈ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి









**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గౌరవనీయులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) గారు విద్యనభ్యసించిన చారిత్రాత్మక పాఠశాలను దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. పాఠశాల లోని తరగతి గదులు, మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, విద్యార్థులకు అందుతున్న విద్యా విధానంపై ఆరా తీశారు.ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయికి దీటుగా, అత్యుత్తమ నాణ్యమైన విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో గత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇంతటి భారీ, అత్యాధునిక పాఠశాల భవనాన్ని నిర్మించారని కొనియాడారు. విద్యారంగంపై ఉన్న మక్కువతో ఈ ప్రాంతానికి ఇంత పెద్ద విద్యా మందిరాన్ని కానుకగా ఇచ్చిన కేసీఆర్ గారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో ఈ స్కూల్ మరియు కాలేజీలో మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని, విద్యా ప్రమాణాలను పెంచి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేలా అన్ని విధాలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.దుబ్బాక పట్టణ ప్రజలతో పాటు, చుట్టుపక్కల పరిసర గ్రామాల ప్రజలు కూడా ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని, చదువుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. అంకెల గారడి తప్ప అబివృద్ధి శూన్యం

- లక్ష్మీ దేవునిపల్లి ప్రాజెక్ట్ కు జాతీయ హోదా అనే అంశం ఏక్కడ లేదు కేంద్రం ఇస్తామని. ఎప్పుడు కూడా చెప్పలేదు
- రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇస్తామన్న రెండు లక్ష్యల నూతన పింఛన్ల మాట ఏమైందని గాటు ప్రశ్న..
- రాష్ట్ర ప్రభుత్వానికి నిబద్ధత లేదని సూటి ప్రశ్నలు ఎన్నికలో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే. రాజీలేని పోరాటం చేస్తాము..
- కొందుర్గ్ మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల. సమావేశంలో పాల్గొన్న పార్లమెంట్. మెంబర్ డీకే అరుణమ్మ....



**షాద్ నగర్ ప్రజావాణి జూన్10:**షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలోని వివిధ. గ్రామాలలో పార్లమెంట్ నిధుల ద్వారా మంజూరైన రేగడి చిల్కమర్రి ఉమెంత్యాల కొందుర్గ్ గుర్రంపల్లి గ్రామాలలో హై మాక్స్ వీధి లైట్ల ప్రారంభించిన అనంతరం ఆమె. స్థానిక మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పై. నిప్పులు. చెరిగారు గత ప్రభుత్వం. పది సంవత్సరాలు ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులను. నిర్మించకుండా. మోసం చేసింది నేడు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి. కె సి ఆర్ ను అనుసరిస్తున్నాడని. ఆమె ఆరోపించింది పాలమూరు రంగారెడ్డి లక్ష్మీ దేవునిపల్లి ప్రాజెక్ట్ అసలు. అది కాదే కాదని ఎవ్వరు ఇష్టం వచ్చి నట్లు. వారు మార్పులు. చేస్తున్నారని. ఉమ్మడి పాలమూరు మీద రాష్ట్ర ప్రభుత్వానికి చట్ట శుద్ధి. లేదని. ప్రభుత్వం ఏర్పడి రెండు ఇప్పటికి రెండు సంవత్సరాలు గడిచిందని ప్రాజెక్ట్ ఇలాంటి కార్యరూపం దాల్చలేదు అని తెలిపారు. ఇవాళ. రాష్ట్రం.లో కాంగ్రెస్ ప్రభుత్వం. దివాళా తీసే పరిస్థితులలో ఉంది. కేవలం కేంద్రం నుంచి వచ్చే నిధుల ఆధారంగా. ప్రభుత్వ కార్యకలాపాలు సాధిస్తున్నారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం మోడీ పై నిందలు వేయటం తప్ప మరేమీ పని ఆయనకు. లేదని అన్నారు ఇవాళ రాష్ట్ర. ప్రజలను. రేవంత్ రెడ్డి చాలా విధాలుగా మోసం చేస్తున్నారని అది ఎల్లా మాటే మహిళకు 2500 ప్రతి నెల ఇస్తానని మాట తప్పారని మరి అలాగే రైతు బంధు కేవలం రెండు ఎకరాల. రైతులకు. మాత్రం. లబ్ధి చేకూరేలా తయారయ్యాయి ఆమె కితాబిచ్చారు మహిళకు. ఉచిత. బస్సు. ప్రయాణం పేరు చెప్పి వారు భర్తల జేబులు కాలి చేస్తున్నారని ఆమె. అన్నారు ఇవాళ. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయ్యింది అనిప్రభుత్వ కేవలం పత్రికలో అభివృద్ధి పేరుచెప్పి మాయ. మాటలతో కాలయాపనతో మురిసి పోతున్నారని ఆమె తెలిపారు తెలంగాణ. రాష్ట్ర అవతరణ. దినోత్సవం. నుండి రాష్ట్రం లో అని రకాల పింఛన్లు పెంచుతామని మరి అలాగే నూతనంగా రెండు. లక్షల పై చిలుకు పింఛన్లు మంజూరి చేస్తామని. అన్న రేవంత్ రెడ్డి మాటలు. నీట్ నీటి మూటలని తెలిపోయిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు మాటలతో కాలయాపన చెయ్యకుండా ఎన్నికలో ఇచ్చిన హామీలను. బేషరతుగా నెరవేర్చాలని తెలిపారు. లేని పక్షములో మాజీ సీఎం కు పట్టిన. గతే రేవంత్ రెడ్డికి. పడుతుందని కెసిఆర్ ఎర్రవల్లి వ్యవసాయ స్కేత్రం లో పడుకునట్లుగానే రేవంత్ రెడ్డి కొడంగల్ లో విశ్రమిస్తారని ఆమె ఈ సందర్భంగా.మీడియా ముందు జోస్యం చెప్పారు .. మీడియా ప్రశ్నకు సమాధానమిస్తూ లక్ష్మీ దేవునిపల్లి పల్లి ప్రాజెక్ట్ కు ఎక్కడ కూడా. జాతీయ. హోదా ఇస్తామని మా ప్రభుత్వం అనలేదని అది సాధ్యం కానీ ఎక్కడ. అమలు. లేని ప్రశ్న అని ఆమె తెలిపారు మరి అలాగే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ పై పూర్తి. వివరాలు. తెలుసుకొని ఎక్కడి రైతులకు లాభం అయ్యేలా చేస్తామని ఆమె. తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి అందెబాబాయ్య రంగయ్య గౌడ్ విజయ్ భాస్కర్ చారి మనోహర్ రెడ్డి భూపాల్ చారి ఇ శ్రీనివాస్ సునతి వంశీకృష్ణ పాట అశోక్ లక్ష్మీకాంత్ రెడ్డి సర్పంచ్ బోయ అశోక్ మాజీ సర్పంచ్ బలవంత్ రెడ్డి దామోదర్ రెడ్డి ఎదిరే రాజు శివారెడ్డి మహేందర్ రెడ్డి లక్ష్మయ్య గౌడ్ కొమరబండ శ్రీశైలం మరాఠి సురేష్ కార్తీక్ శివ నరేష్ వివిధ గ్రామాల ప్రజలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు..

# మహిళలకు ఉపాధి అవకాశాల కల్పన

- షాద్ నగర్ ఆర్డీఓ ఎన్.ఆర్. సరిత
- అడ్వాన్స్ బ్యూటీషియన్ కోర్సు పూర్తి చేసిన మహిళలకు అభినందనలు
- ఫరూఖ్‌నగర్‌లో 30 మంది మహిళలకు బ్యూటిషన్ కోర్సులో శిక్షణ పూర్తి
- ఫెమినా మహిళా సేవ మండలి అలియా సుల్తానా బేగంకు ఆర్డీవో అభినందనలు



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 10:**తెలంగాణ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, ఫెమినా మహిళా సేవ మండలి నిర్వహణలో ఫరూఖ్‌నగర్‌లో 30 మంది మహిళలు, యువతులకు 30 రోజులపాటు అడ్వాన్స్ బ్యూటీషియన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను ఫెమినా బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు ఆలియా సుల్తానా బేగం అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) ఎన్.ఆర్. సరిత హాజరై శిక్షణ పొందిన మహిళలను అభినందించారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. 30 రోజులపాటు శిక్షణ పొందిన మహిళలు ఎంతో సృజనాత్మకతతో, కళాత్మక నైపుణ్యాలతో బ్యూటీషియన్ కోర్సును నేర్చుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. శిక్షణను సమర్థవంతంగా అందించి మహిళలను నిపుణులుగా తీర్చిదిద్దిన ఆలియా సుల్తానా బేగంను ప్రత్యేకంగా అభినందించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాలు మరింత మందికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఫెమినా బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు ఆలియా సుల్తానా బేగం మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ సహకారంతో మహిళలకు పెద్ద ఎత్తున బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు..

# యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రంలోనే మోడల్ జిల్లాగా గుర్తింపు...

- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీఎంహెచ్ఓ.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 10:**దేశవ్యాప్తంగా అమలు అవుతున్న ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) మోడల్ డిస్ట్రిక్ట్ ఇనిషియేటివ్ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి యాదాద్రి భువనగిరి జిల్లా మోడల్ జిల్లాగా గుర్తింపు పొందింది.ఈ నేపథ్యంలో జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రోజు సాయంత్రం 4 గంటలకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ అనురాగ్ జయంతి ఐఏఎస్ , జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ ముఖ్య కార్య నిర్వాహక అధికారి (సీఈఓ-ఎన్ హెచ్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ మోడల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమం అమలు విధానం , కార్యా చరణ ప్రణాళిక , లక్ష్యాలు , ఆశించిన ఫలితాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏబీడియం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ , ప్రైవేటు వైద్య సంస్థల్లో డిజిటల్ హెల్త్ సేవల విస్తరణ , ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ , ఏబిహెచ్ఎ ఐడి నమోదు , హెల్త్ ఫెసిలిటీ , హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో ఏబీడీఎం మోడల్ డిస్ట్రిక్ట్ కార్య క్రమాన్ని ఆదర్శవంతంగా అమలు చేసి రాష్ట్రానికి , దేశానికి ఆదర్శంగా నిలిచే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా. యం. మనోహర్ , ఏబీడీఎం నోడల్ అధికారి ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎరుపెక్కిన ముదిగొండ

**ముదిగొండ జూన్ 10 ప్రజావాణి ప్రతినిధి:** వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 25వ మహాసభ సందర్భంగా ముదిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామం రాయల కమలమ్మ ఫంక్షన్ హాల్లో ఆ సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం బహిరంగ సభ జరిగింది. ఈసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వము ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ, ప్రధాని మోడీ నిర్బంధాలు, ప్రయోగిస్తూ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పని హక్కును కాపాడు కోవాలని, కూలి పెంచాలని, సమగ్ర భూపంపిణీ జరగాలని వ్యవసాయ కార్మిక సంఘం, శ్రామిక జనాలు, కష్టజీవుల పక్షాన ఉద్యమిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత విధానాలను ప్రజలకు వివరిస్తూ, క్షేత్రస్థాయిలో కార్యచరణ చేపట్టి పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈనెల 20,21,22 తేదీల్లో రాష్ట్ర మహాసభలు మహబూబ్నగర్ జిల్లాలో జరుగనున్నాయని, ఈసభలను కూడా విజయవంతం చేయాలన్నారు. శ్రామిక రాజ్య స్థాపన కోసం ఎర్రజెండే మార్గమన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సంక్షోభంలో నెట్టి కూలీలకు ఉపాధి లేకుండా కేంద్ర పాలకులు చేస్తున్నారని ఆర్ వెంకటరాములు చెప్పారు. విబిజీ రాంజీ పేరుతో జులై ఒకటి నుండి రాబోతున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, యధావిధిగా మహాత్మా గాంధీ పేరుతో ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. పోరాటాల ఖిల్లా, ఖమ్మం జిల్లా పోరుగడ్డ ముదిగొండ మండలంలో జిల్లా మహాసభ జరగటం అభినంద నీయమన్నారు. ఇంటి స్థలాలు కోసం, పేదలకు వ్యవసాయ భూమి పంపిణీ చేయాలని జరిగిన భూపోరులో ఏడుగురు వ్యవసాయ కూలీలు రక్తతర్పణ చేశారన్నారు. మహాసభల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు ఉచిత విద్యుత్ ఉండదు.

రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు.

రాష్ట్రంలో రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ భవిష్యత్తులో ఉండదని, కేంద్ర ప్రభుత్వం తొలగించే విధంగా పార్లమెంట్లో చట్టం చేసిందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు తెలిపారు. రైతుల మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టే ఆలోచనలు పాలకులు చేస్తున్నారన్నారు. భూస్వామ్య పెట్టుబడి దారులు, అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశాన్ని ఆవరించి ఉన్నాయని, ప్రధాని మోడీ వారికి కొమ్ముగాస్తు వ్యవసాయ భూములను కొల్లగొట్టి దారాదత్తం చేసేందుకు కుట్ర



చేస్తున్నారన్నారు. 1917లో రష్యాలో బూర్జవాలకు, ధనవంతులకు వ్యతిరేకంగా శ్రామిక కార్మికుల ఐక్యంగా ఉద్యమించి ఎర్రజెండా రాజ్యం తీసుకొచ్చారన్నారు. ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటాలు, సోషలిస్ట్ ఉద్యమాలు కొనసాగుతున్నాయన్నారుఆస్ఫూర్తితోనే ప్రజా ఉద్యమాలు, భూ పంపిణీ పోరాటాలు కొనసాగించాలని నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు.

ప్రజా అభివృద్ధికి ఉద్యమించిన వీరుల గడ్డ ముదిగొండ.

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ. ప్రజాభివృద్ధికి ఉద్యమించి అమరులైన మృతవీరుల గడ్డపై వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జరగటం సముచితమన్నారు. రేవంత్ సర్కారు, ప్రజలను సర్కస్ ఆడిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటల గారడితో ప్రజలను మభ్యపెడుతుందన్నారు. మహిళలు, మైనర్ బాలికలపై హత్యాచారాలు పెరిగాయన్నారు. ఖమ్మంలో రెండు రోజుల క్రితం జరిగిన మైనర్ బాలికపై హత్యాచారయత్నం హత్య చేసేందుకు ప్రయత్నించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో జడ్పిటిసి, ఎంపిటిసి, కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, ఈఎన్నికల్లో లబ్ధి పొందెందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కోటి మంది, మహిళలను, కోటీశ్వరులను చేస్తామని అబద్దాలు చెప్పున్నారన్నారు. మహిళలకు రూ 2,500 నెలకి ఇస్తామని వ్యవసాయ కూలీలకు, రూ 12 వేలు అందజేస్తామని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన మాటలు, నేటికీ, రాష్ట్ర పాలకులు అమలు చేయలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సుందరయ్య పెట్టిన సంఘం వ్యవసాయ కార్మిక సంఘం.

జిల్లా ఉపాధ్యక్షులు రాయల వెంకటేశ్వర్లు.

గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కూలీలు, పాలేరుల శ్రమ



దోపిడి, వెట్టి చాకిరి, అణిచివేత, బానిసత్వం, అంటరానితనంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య ఏర్పాటు చేసిన సంఘమే వ్యవసాయ కార్మిక సంఘమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయల వెంకటేశ్వర్లు అన్నారు. పల్లెల్లో భూస్వాముల పెత్తనాన్ని సహించలేక పుచ్చలపల్లి సుందరయ్య కార్మికులను ఐక్యం చేసి హక్కులకై ఉద్యమించారన్నారు. సుందరయ్య ముదిగొండ వెంకటాపురం ప్రాంతంలో పర్యటించారని ఆయన పేర్కొన్నారు. ఆనాటి నుండి నేటి వరకు వ్యవసాయ కార్మిక సంఘం కూలినాలి పేదలకు అండగా నిలిచిందన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభ విజయవంతం.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 25వ మహాసభ సందర్భంగా జరిగిన భారీ ప్రదర్శన, ప్రారంభ సభలో మండలం సంఘ శ్రేణులతోపాటు, జిల్లా నలుమూలల నుండి వచ్చిన వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు శ్రామిక జనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మహాసభల స్ఫూర్తితో రానున్న రోజుల్లో వ్యవసాయ కార్మిక సమస్యల పరిష్కారం కోసం, ఉద్యమాలు, కార్మిక పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈసభలో కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నాయకులు భూక్య వీరభద్రం, శ్రీనివాస్, పాలవాయి పాండురంగారావు, రాయల శ్రీనివాసరావు, వేల్పుల భద్రయ్య, మేకపోతుల భద్రమ్మ, వెంకన్న, ఊటుకూరి గోపయ్య, కొమ్ము శ్రీను, గుడవర్తి నాగేశ్వరరావు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, సంఘ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడేపల్లిలో స్వచ్ఛపథం కార్యక్రమం నిర్వహణ

- పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు



**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 10** మండల కేంద్రమైన చౌడేపల్లిలో బుధవారం స్వచ్ఛపథం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేపట్టారు. అలాగే చౌడేపల్లి--పలమనేరు ప్రధాన రహదారి పరిసర ప్రాంతాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు పారిశుధ్యం ప్రాముఖ్యతను వివరించి, తమ ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని కోరారు. గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం అందుబాటులో ఉంచిన ఐవీఆర్ఎస్ (IVRS) సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజా సమస్యలు, పారిశుధ్యానికి సంబంధించిన ఫిర్యాదులను సకాలంలో నమోదు చేయడం ద్వారా వాటి పరిష్కారానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శివకుమార్, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాలను విజయవంతం చేశారు. స్థానిక ప్రజలు కూడా కార్యక్రమానికి సహకరించి పరిశుభ్రమైన చౌడేపల్లి నిర్మాణానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# 3rd సీనియర్ ఏసియన్ ఆత్యపాత్య ఛాంపియన్షిప్ 20 25- 26 భూటాన్ లో జరిగిన అంతర్జాతీయ హత్య పాత్య పోటీలకు స్థానిక










**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ :10:** 3rd సీనియర్ ఏసియన్ ఆత్యపాత్య ఛాంపియన్షిప్ 20 25- 26 భూటాన్ లో జరిగిన అంతర్జాతీయ హత్య పాత్య పోటీలకు స్థానిక సంగారెడ్డి శాంతినగర్ లో ఉన్న సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో చదివిన బిందు ఇండియన్ టీం కి సెలెక్ట్ అయి అంతర్జాతీయంగా 10 దేశాలు పాల్గొన్న ఈ ఛాంపియన్షిప్లో ఇండియా గెలవడంలో ప్రధాన పాత్ర పోషించిన పాఠశాల విద్యార్థిని కుమారి బిందుకు పాఠశాల కరస్పాండెంట్ బాల రెడ్డి, గారు ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. బిందు జిల్లా, స్థాయిలో రాష్ట్ర, స్థాయిలో పాల్గొని భారతదేశపు తరపున అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరిచి 3rd సీనియర్ ఏషియన్ చాంపియన్షిప్ 2025- 26 కప్పు భారతదేశానికి రావడంలో కీలక పాత్ర పోషించింది సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో శిక్షణ పొంది ఈ పోటీలో పాల్గొని ఇండియా విజయంలో ప్రధాన పాత్ర పోషించినందుకు మాకు అందరికీ గర్వంగా ఉందని ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి సంతోషాన్ని వ్యక్తపరిచాడు. చదువుతోపాటు క్రీడలకు మా పాఠశాలలో ప్రాధాన్యత ఇవ్వటం వల్లనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని పాఠశాల కరస్పాండెంట్ Dr. బాలా రెడ్డి గారు హర్షం వ్యక్తపరిచాడు ఇలాంటి విజయాలను విద్యార్థులతో సాధించి పెట్టిన P.E.T సురేష్ ని అభినందించారు

# వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధిపెద్దపల్లి, జూన్ 10:** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సూచించారు. బుధవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంచినీటి సరఫరా, విద్యుత్, పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతి వార్డులో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వీధిదీపాలు, తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి కౌన్సిలర్ నెల రోజుల పాటు తమ వార్డులో ఉదయం జరిగే మున్సిపల్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించాలని, మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కూడా




ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అవసరమైతే తాను కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు. ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులపై విశ్వాసం పెరగాలంటే సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. వార్డు కౌన్సిలర్లు ఏదైనా సమస్యను అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే డార్క్ స్పాట్లుగా ఉన్న ప్రాంతాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ, అమృత్-2 పథకం కింద కొత్త నీటి కనెక్షన్లు ఇవ్వడంలో జాప్యం



జరుగుతోందని, పనులు నత్తనడకన సాగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అమృత్-2 అధికారులను తీవ్రంగా హెచ్చరించి, రెండు మూడు రోజుల్లో పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్పర్సన్ ముస్కాన్ నాజ్ అలీ, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం బస్ స్టేషన్ ఆవరణలో రూ. 4.77 లక్షలతో సీసీ రోడ్డు మంజూరు



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జూన్ 10** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (APSRTC) కూనవరం బస్ స్టేషన్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం రూ. 4.77 లక్షల అంచనా వ్యయంతో సిమెంట్ (సీసీ) రోడ్డు మంజూరైనట్లు గోకవరం డిపో మేనేజర్ (ఐవీ) గారు అధికారికంగా తెలియజేశారు. ఈ నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈరోజు కూనవరం బస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కూనవరం మండల అధ్యక్షులు యాడవల్లి భాస్కర్ రావు సొసైటీ చైర్మన్ తోటకూర వెంకన్న క్లస్టర్ ఇంచార్జ్ మోసం రాము మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పాల్గొన్న ఇతర ముఖ్య నాయకులు:మండల కమిటీ నాయకులు వివిధ బూత్ ఇంచార్జ్‌లు మరియు యూనిట్ ఇంచార్జ్‌లు గ్రామ శాఖ నాయకులు టీడీపీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలుబస్ స్టేషన్ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణం వల్ల ప్రయాణికులకు, బస్సుల రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# ప్రజల వద్దకే పాలన

- మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్

**పరకాల జూన్ 10 (ప్రజా వాణి ):** వార్డు సభలతో ప్రజల వద్దకే పాలన అని మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా పరకాల మున్సిపల్ పరిధిలో బుధవారం 3,12,14,16,19,20,22 వార్డు సభలు నిర్వహించబడ్డాయి. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వార్డు స్థాయిలోనే పరిష్కార చర్యలు చేపట్టడం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, ప్రజల భాగస్వామ్యంతో పట్టణా భివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడమే ఈ వార్డు సభల ప్రధాన ఉద్దేశ్యమని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ప్రతి ఇంటి వద్ద చెత్తను తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. పరిశుభ్రమైన పట్టణ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. భూగర్భ జలాలను పరిరక్షించేందుకు ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల పూడికతీత, మురుగు కాలువల శుభ్రత, వర్షపు నీటి పారుదల వ్యవస్థల నిర్వహణ, నీటి నిల్వలు ఏర్పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన




కల్పించారు. దోమల వ్యాప్తి నివారణకు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పట్టణంలో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల సంరక్షణ, రహదారుల అభివృద్ధి, హరితహారం, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. సీజనల్ వ్యాధుల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సురక్షితమైన తాగునీటి వినియోగం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ గంజి వెంకటరెడ్డి, మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు,

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి

- ఉచిత విద్యతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు

**పరకాల , జూన్ 10 (ప్రజా వాణి ):** పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి తమ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు బుధవారం శాయంపేట మండల కేంద్రంలో పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు అక్కడున్న పిల్లలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కళాశాలలో ఉచిత ప్రవేశం, ఉచిత పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్, అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన బోధన, విశాలమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, డిజిటల్ ల్యాబ్, క్రీడా మైదానం అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఈఏపీసెట్,జె ఈ ఈ నీట్, డిఈడి, లావు సెట్ గ్రూప్స్ తదితర పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, వారానికోసారి పరీక్షలు, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు 100 శాతం స్కాలర్షిప్ సౌకర్యం, బాలురు--బాలికలకు వేర్వేరు ప్రభుత్వ హాస్టల్ వసతి కల్పించబడుతుందని వివరించారు. అడ్మిషన్ కోసం 10వ తరగతి మెమో జిరాక్స్, అసలు టీసీ, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించాలని అధ్యాపకులు పోడేటి రవీందర్, రాచకొండ రాజు, జడ చేరాలు తెలిపారు.

# ప్రకృతి ప్రేమికుడు భారతీరాజా

## పల్లె అందాలకు చిత్రాల్లో పెద్దపీట



ప్రకృతిని ప్రేమించడం.. అనుభవించడం.. ఆస్వాదించడం..ఆనందించడం అందరికీ తెలుసు. కాని ఈప్రకృతి రమణీయకతను సెల్యూలాయిడ్‌పై చూపి ప్రేక్షకులను రంజిపం చేయడం కొందరికే తెలుసు. అందులో ముందుంటారు దర్శకలు భారతీరాజా. ఆయన తీసిన చిత్రలే అందుకు నిదర్శనం. భారతీయ సినీ ప్రపంచంలో గ్రామీణ జీవితానికి కొత్త భాషను నేర్పిన దర్శకుడు ఆయన పల్లె అందం, అక్కడి మనుషుల స్వచ్ఛమైన ప్రేమ, వారి అనుబంధాలు – ఆనందాలు, బాధలు – భావోద్వేగాలను ఎంతో సహజంగా వెండితెరపై ఆవిష్కరించడంలో ఆయన తరవాతే ఎవరైనా. ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమా మట్టివాసనతో నిండిన ఓ జీవనరాగంలా అనిపిస్తుంది. ప్రేమను కవిత్వంగా, బంధాలను హృద్యంగా, ప్రకృతిని పాత్రగా మలిచిన ఆయన చిత్రాలు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేశాయి. భావోద్వేగాలకు దృశ్యరూపమిచ్చిన ఓ గొప్ప కథకుడుగా ఆయన చిత్రసీమలో నిలిచి పోయారు. భారతీరాజా భౌతికంగా దూరమయినా, ఆయన తీసిన మణిపూసల్లాంటి చిత్రాలు నిరంతరం మన మనసులను తడుతూనే ఉంటాయి. కన్నడ దర్శకుడు పుట్టణ్ణ కనగల్, పి.పుల్లయ్య వంటి దిగ్గజాల వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసి సినిమాలో మెళకువలు నేర్చుకున్నారు. అలా ఆయన పరిశ్రమలోకి అడుగుపెట్టారు.భారతీరాజా తన సినిమాల్లో ఎక్కువగా పల్లెటూరి కథలనే చూపించేవారు. మట్టివాసనను వెండితెర పైకి తెచ్చిన దర్శకుడిగా ఆయనకు పేరుంది. హీరోయిన్లను మేకప్ లేకుండా స్వచ్ఛంగా చూపించేవారు. దీని వెనుక కారణాన్ని ఆయన ఓ సందర్భంలో తనదైన చతురతను జోడించి చెప్పారు. 'ప్రకృతికాంత' అందానికి ముగ్ధుడినయ్యా. అందుకే కెమెరా పట్టుకుని ఆ అందాన్ని వెతుక్కుంటా అంటూ పల్లెలపై తన ప్రేమను వ్యక్తపర్చారు. 1977లో వచ్చిన '16 వయతినిలే' (తెలుగులో 'పదహారేళ్ల వయసు' పేరుతో రీమేక్ అయ్యింది) సినిమాతో భారతీరాజా దర్శకుడిగా పరిచయమయ్యారు. అప్పటివరకు కేవలం స్టూడియో సెట్టింగులకే పరిమితమైన తమిళ సినిమాను నిజమైన పల్లెటూరి లొకేషన్లలోకి తీసుకెళ్లి సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు. ఎలాంటి మేకప్ లేకుండా హీరోలను చూపించడం, ఎలాంటి అదనపు సొగసుల జోలికి వెళ్లకుండా సహజంగా ఉన్న అమ్మాయిలను హీరోయిన్లుగా పరిచయం చేయడంతో అప్పటి సినీ సంప్రదాయాలను తిరగరాశారు. కేవలం గ్రామీణ చిత్రాలకే పరిమితం కాకుండా, 'సిగప్పు రోజాక్కల్' (తెలుగులో ఎర్ర గులాబీలు) వంటి సైకో థ్రిల్లర్ చిత్రాలతో తన బహుముఖ ప్రజ్ఞను చాటుకున్నారు. తెలుగులో ఆయన దర్శకత్వం వహించిన 'సీతాకోకచిలుక' (1981) చిత్రం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన తీసిన 'వేదం పుదిదు' సినిమా సమాజంలో పెద్ద చర్చకు దారితీసింది. రాధిక, రాధ, రేవతి, కార్తీక్, విజయశాంతి వంటి ఎందరో నటీనటులను ఆయనే వెండితెరకు పరిచయం చేశారు. భారతీరాజా ప్రతిభకు ఎన్నో అవార్డులు దాసోహమన్నాయి. ఆయన తన కెరీర్‌లో దాదాపు 40 చిత్రాలకు దర్శకత్వం వహించి, 'ఇయక్కునార్ ఇమయం (దర్శక శిఖరం)' అనే బిరుదును పొందారు. జాతీయ అవార్డులు: వివిధ విభాగాల్లో మొత్తంగా 6 జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు. ఇందులో తెలుగు చిత్రం 'సీతాకోకచిలుక'కు ఉత్తమ ప్రాంతీయ చిత్ర అవార్డు కూడా ఉంది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ 2004లో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. వీటితో పాటు 4 ఫిలింఫేర్ అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర అవార్డులు, నంది అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. ఆయన కేవలం దర్శకత్వానికే పరిమితం కాకుండా నటుడిగానూ అలరించారు. 'ఆయుధ ఎళుతు', 'పాండియనాడు', 'తిరుచిత్రంబలమ్' (తిరు), గతేడాది వచ్చిన విజయ్ సేతుపతి 'మహారాజా' చిత్రాల్లో కీలక పాత్రలు పోషించి మెప్పించారు. మోహన్‌లాల్ 'తుడరుమ్'లో చివరిసారి తెరపై కనిపించారు. అలాగే ఆయన నటించిన 'పులవర్' చిత్రం ఇంకా విడుదల కావాల్సిఉంది. భారతీరాజా తర్వాతితరం చిత్రనిర్మాతల కు శిక్షణ ఇవ్వడానికి 'భారతీరాజా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సినిమా'ని స్థాపించారు.



## దిగ్గజ దర్శకుడికి అధికారిక వీడ్కోలు..

### తమిళనాడు ప్రభుత్వ కీలక నిర్ణయం

దిగ్గజ చలనచిత్ర దర్శకుడు భారతీరాజా అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రకటించారు. తమిళ చిత్ర పరిశ్రమకు ఆయన అందించిన అసమాన సేవలకు, ఆయన స్థాయికి గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. భారతీరాజాకు అధికార లాంఛనాలతో తుది వీడ్కోలు పలకాలంటూ తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (టీఎఫ్ఏపీఏ) చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.




అంతకుముందు టీఎఫ్ఏపీఏ ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి చేస్తూ, తమ వ్యవస్థాపకుడైన భారతీరాజాకు ప్రభుత్వ గౌరవం కల్పించాలని కోరింది. దీనిపై వెంటనే స్పందించిన సీఎం విజయ్, ప్రభుత్వ గౌరవ వందనంతో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం పట్ల నిర్మాతల సంఘం హర్షం వ్యక్తం చేసింది.

ఈ సందర్భంగా టీఎఫ్ఏపీఏ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. భారతీయ చలనచిత్ర రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దార్శనికుడు భారతీరాజా అని కొనియాడింది. ఒక దర్శకుడిగా ఎన్నో అద్భుతమైన చిత్రాలను రూపొందించడమే కాకుండా, నటుడిగానూ తనదైన ముద్ర వేసి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారని ప్రశంసించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి పద్మశ్రీ (2004) పురస్కారంతో పాటు 6 జాతీయ చలనచిత్ర అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర అవార్డులు అందుకొని సినిమాకు గర్వకారణంగా నిలిచారని గుర్తుచేసింది.

2020లో నిర్మాతల సంక్షేమం కోసం భారతీరాజా ముందుండి 'తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్'ను స్థాపించారని, ఆయన నాయకత్వ పటిమతోనే ఈ సంఘం నేడు 400 మందికి పైగా క్రియాశీల నిర్మాతలతో బలంగా ఉందని అసోసియేషన్ తెలిపింది. నిర్మాతలు, దర్శకులు, నటీనటుల సంక్షేమం కోసం ఆయన నిరంతరం తపించారని, తమిళ సినిమా అభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని కృతజ్ఞతాపూర్వకంగా స్మరించుకుంది.

## దసరాకు షిఫ్ట్ అయిన టాక్సిక్ విడుదల

### చిత్ర వర్గాల్లో బలమైన టాక్



కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' గురించి మరోసారి ఆసక్తికర వార్తలు సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలన క్రేజ్ సంపాదించుకున్న యష్ నుంచి వస్తున్న తదుపరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో మాత్రం ఇంకా స్పష్టత రాకపోవడంతో అభిమానుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యష్ సరసన రుక్మిణి వసంత్, తారా సుతారియా నటిస్తుండగా, కీలక పాత్రల్లో హుమా ఖురేషి, కియారా అద్వానీ, నయనతార కనిపించనున్నారని సమాచారం. భారీ తారాగణం, హై బ్జడెట్ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ సినిమా మొదటి నుంచే దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ చిత్రం ఇప్పటికే విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, మేకర్స్ సరైన సమయాన్ని ఎంపిక చేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరిస్థితులు, ఇతర పెద్ద సినిమాల విడుదలలు, పాన్ ఇండియా స్థాయిలో బిజినెస్ అవకాశాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని విడుదలను వాయిదా వేస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సమాచారం ప్రకారం 'టాక్సిక్' సినిమా ఈ ఏడాది అక్టోబర్ నెలకు షిఫ్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయట. ముఖ్యంగా అక్టోబర్ తొలి వారం లేదా మూడో వారంలో విడుదల చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు కన్నడ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు చిత్ర బృందం నుంచి రిలీజ్ డేట్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందనేది తెలియాల్సి ఉంది.

## తండ్రికి తగ్గ తనయుడిగా బాలకృష్ణ

### బాలకృష్ణ జన్మదినోత్సవం


### అభినందనలు తెలిపిన ప్రముఖులు



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నటసింహం నందమూరి బాలకృష్ణ నటప్రస్థానం ఒక అద్భుతం. ఆయన జన్మదినం సందర్భంగా చిత్ర ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఐదు దశాబ్దాలకు పైగా సాగుతున్న బాలయ్య కెరీర్‌లో ఎన్నెన్నో అపూర్వ విజయాలు, మరెవరికీ సాధ్యంకాని రికార్డులు. వసూళ్ల పరంగానే కాదు, థియేటర్లలో అత్యధిక రోజులు ప్రదర్శించబడిన సినిమా కూడా బాలయ్య పేరుతోనే ఉంది. బాలకృష్ణ పని అయిపోయింది అని విమర్శకులు భావించిన ప్రతిసారీ మాస్ కంబ్యాక్ ఇవ్వడమే కాదు బాక్స్ ఆఫీస్ వద్ద సరికొత్త రికార్డులతో విమర్శకుల నోళ్లు మూయించాడు. మహానటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఐదవ కుమారుడిగా 1960 జూన్ 10న బాలకృష్ణ జన్మించారు. తండ్రి నేర్పిన అపారమైన వృత్తి నిబద్ధత, క్రమశిక్షణ, తల్లి బసవరామతారకం అందించిన ప్రేమానురాగాలు బాలయ్యను ఒక విలక్షణమైన వ్యక్తిగా తీర్చిదిద్దాయి. ఓవైపు బడిలో పాఠాలు చదువుకుంటూనే 1974లో ఎన్టీఆర్ నటించిన తాతమ్మకల సినిమా ద్వారా వెండితెరకు పరిచయం అయ్యాడు బాలయ్య. అన్నదమ్ముల అనుబంధం, వేములవాడ భీమకవి, దానవీరశూరకర్ణ, శ్రీమద్విరాటపర్వము, శ్రీతిరుపతి వేంకటేశ్వర కళ్యాణం, రౌడీరాముడు-కొంటె కృష్ణుడు, అనురాగదేవత, సింహం నవ్వింది, శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర' వంటి చిత్రాలలో తండ్రి ఎన్టీఆర్ తో కలిసి నటించి మెప్పించాడు బాలయ్య. 1984లో సాహసమే జీవితం సినిమాతో సోలో హీరోగా మారారు. కానీ ఆ సినిమా ఆశించినంతగా ఆడలేదు. తొలిమూడు సినిమాలు ఫ్లాప్ అవడంతో బాలయ్యపై విమర్శలు వచ్చాయి.

## కలెక్షన్లలో దూసుకెళుతున్న పెద్ది

### రూ.332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణను అందుకుంటున్న ఈ చిత్రం వసూళ్ల పరంగా కూడా సత్తా చాటుతోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఆరు రోజుల్లోనే రూ.332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి సంచలనం సృష్టించింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన చిత్రబృందం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో క్రీడలు, భావోద్వేగాలు, కుటుంబ బంధాలు, పోరాట స్ఫూర్తి వంటి అంశాలను దర్శకుడు బుచ్చిబాబు సాన ఆకట్టుకునే విధంగా చూపించారు. ముఖ్యంగా రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులు, అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటించగా, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ, రవికిషన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం కూడా సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'పెద్ది' చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.218.50 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సినిమా పూర్తిస్థాయి విజయాన్ని నమోదు చేయాలంటే దాదాపు రూ.220 కోట్ల షేర్ వసూలు చేయాల్సి ఉంటుంది. అంటే గ్రాస్ పరంగా రూ.440 కోట్ల మార్క్‌ను అందుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు రూ.332 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన నేపథ్యంలో బ్రేక్ ఈవెన్ చేరుకోవడానికి మరో రూ.108 కోట్ల గ్రాస్ అవసరమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 'పెద్ది' ఇప్పటికే బ్రేక్ ఈవెన్ సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

## ఆల్ఫా టీజర్ విడుదల

### భారీ యాక్షన్ సీన్లఓ కొత్తగా ఆలియా భట్

యశ్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ నుంచి వస్తున్న 7వ సినిమా 'ఆల్ఫా' టీజర్ బుధవారం విడుదలైంది. శివ్ రావల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ చిత్రంగా వస్తున్న ఈ సినిమాలో అలియా భట్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపించింది. ఈ టీజర్‌లో అలియా భట్ ఒక ట్రైన్డ్ కిల్లర్‌గా శత్రువులపై విరుచుకుపడుతూ కనిపించగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఆమెకు తండ్రిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అలియా భట్ కేవలం ఒక సాధారణ అమ్మాయిలా కాకుండా, చిన్నప్పటి నుంచే పోరాటాల మధ్య పెరిగిన ఒక ప్రమాదకరమైన హంతకురాలిగా కనిపించబోతుంది. భారీ యాక్షన్ సీన్లు, గన్గ్÷ట్లు,, ÷టింగ్‌లతో ఆమె అదరగొట్టింది. ఈ టీజర్ సినిమాలోని యాక్షన్‌ను చూపించడమే కాకుండా, అలియా భట్, బాబీ డియోల్ పాత్రల మధ్య ఉండే బలమైన బంధాన్ని కూడా చూపిస్తోంది.మరోవైపు ఈ సినిమాలో మరో హీరోయిన్ శర్వరి కూడా నటిస్తోంది. రాబోయే రోజుల్లో ఆమె పాత్రకు సంబంధించిన వివరాలను చిత్ర బృందం ప్రకటించనుంది. బాలీవుడ్‌లో ఇద్దరు హీరోయిన్లు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న అరుదైన భారీ యాక్షన్ సినిమా ఇది. యాక్షన్, సెంటిమెంట్, సస్పెన్స్, కామెడీ కలబోతగా వస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ స్పై థ్రిల్లర్ మూవీ 2026, జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.





Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com